

# సూర్య
నేటి దినపత్రిక


గురువారం
7 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల










- జనార్ధన్ వెంట నడుస్తున్న ఒంగోలు ప్రజానీకం
- సమస్యలు తెలుసుకుంటున్న దామచర్లకు జై కొడుతున్న జనం
- 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ'తో సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం
- జనం కోసం జనార్ధన్‌లో.. మా ఇంటి బిడ్డొచ్చాడంటున్న ప్రజలు
- భర్త ఆశయంలో భాగస్వామ్యమై 'నారీ కోసం నాగసత్యలత'
- నిత్యం ప్రజలకు అండగా దామచర్ల జనార్ధన్
- జన నేతగా జనార్ధన్ విజయం తథ్యం అంటున్న ఒంగోలు ప్రజలు
- జయహో జనార్ధన్ అంటున్న మహిళలు, యువకులు, విద్యావంతులు, మేధావులు

## జనం మెచ్చిన నాయకుడు..
# జనార్ధనుడు

సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీ ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కు రోజురోజుకు అశేష ప్రజాదరణ లభిస్తుంది. ఆయన ఎక్కడకు వెళ్లినా మన నాయకుడొచ్చాడంటూ ప్రజలు ఆయన వెంటనడుస్తూ బ్రహ్మరథం పడుతున్నారు. 2014లో ఒంగోలు ఎమ్మెల్యేగా దామచర్ల జనార్ధన్ చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని ప్రజలు మిగతా 3లో

ప్రజలు ఆయన వైపు ఆశగా చూస్తున్నారు. తమ కష్టాలు తీర్చేది అతనే అని నిర్ధారించుకున్నారు. ఆయన వెంట నడుస్తున్నారు. ఆయన కోసం తాము సైతం అంటూ కదిలొస్తున్నారు. భారీగా పార్టీలో చేరుతూ జై కొడుతున్నారు. ఆ నాయకుడు సైతం తన ప్రజల కోసం అన్నింటికి సిద్ధమై ముందుకెళుతూ భరోసా కల్పిస్తూ జనం మెచ్చిన జన నాయకుడిగా ప్రజాదరణ పొందిన తెలుగుదేశం పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావుకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో పట్టం కట్టేందుకు సంసిద్ధంగా ఉన్నారు.

# అసమగ్ర ప్రాజెక్ట్‌కు అట్టహాస ప్రారంభోత్సవం

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం పేరుతో జగన్‌రెడ్డి అతిపెద్ద డ్రామా నడిపాడని, మొత్తం నిర్మాణం పూర్తికాకుండా, ఇంకా రూ.2 వేల కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉండగానే హడావుడిగా ప్రాజెక్ట్ ప్రారంభించడం, 11 ముంపు గ్రామాలు ఖాళీ చేయించడం, 7 వేల మంది ముంపు రైతులకు రూ.1500 కోట్ల వరకు చెల్లించాల్సి ఉండటం లాంటి ఘట్టాలన్నీ జగన్ ఆడిన డ్రామా వెనుక దాగిన ప్రధాన ఘట్టాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రబడ్జెట్ నుంచి వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.100లు కూడా ఖర్చుపెట్టకుండానే సదరు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం పేరుతో నేడు జగన్‌రెడ్డి



ఆడిన డ్రామాలు చూశాక ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసులు నయవంచనకు, మోసానికి, నమ్మకద్రోహానికి ముఖ్యమంత్రి నిలువెత్తు నిదర్శమని చెప్పుకుంటున్నారని విమర్శించారు. పశ్చిమ ప్రకాశం జిల్లాకు వరప్రదాయిని, 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల ప్రజలకు తాగునీరు అందించే గొప్ప ప్రాజెక్ట్

మిగతా 3లో

- ఎన్నికల్లో లబ్ధికోసమేనని పసిగట్టిన పశ్చిమ ప్రకాశం జిల్లా రైతులు
- గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌లో మూడు గేట్లు పెట్టని సీఎం ప్రాజెక్టు ప్రారంభంతో నవ్వులపాలు
- ప్రాజెక్ట్ పరిధిలో 11 ముంపు గ్రామాలు, 7 వేల మంది రైతులకు ఇంకా చెల్లించాల్సి ఉన్న రూ.1500 కోట్ల పరిహారం
- ఫీడర్ కాలువ లైనింగ్ పనులు, కొల్లంవాగు వద్ద పూర్తికాని హెడ్ రెగ్యులేటరీ వర్క్స్
- డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణంతో పాటు, వాటిపై నిర్మించాల్సి ఉన్న వంతెనలు
- ప్రాజెక్ట్ పూర్తి కావడానికి మరో ఏడాదిన్నరకు పైగా సమయం: ఏలూరి



## వెలిగొండ ప్రాజెక్టు
# జాతికి అంకితం

- 20 ఏళ్ల కల సాకారం, పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం
- 30 మండలాల్లో తాగు నీరు, 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు
- వెలిగొండ ప్రాజెక్టు జంట టన్నెళ్లను ప్రారంభించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్ : నాడు నాన్న వైఎస్ఆర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన, ఆయన బిడ్డగా నేడు ప్రాజెక్టును ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శతబ్ధాల కల సాకారం అయిందని, తాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండబోవని, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాల్లోని ఫ్లోరైడ్ ప్రభావిత, మెట్ట ప్రాంతాలైన 30 మండలాల్లో తాగు, సాగునీరు అందిస్తుందన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎగువ చర్లోపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు జంట టన్నెళ్లను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రి



మిగతా 3లో

# ఓట్ల అక్రమాలపై ఫిర్యాదు చేసినా చర్యల్లేవు

- అద్దంకి నియోజకవర్గంలో భారీగా ఇతర నియోజకవర్గాల ఓటర్లు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

సూర్యప్రతినిధి, ఒంగోలు

అద్దంకి నియోజకవర్గంలో ఓట్ల అక్రమాలు భారీగా బయట పడుతున్నాయి. స్థానిక అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి చేసిన తప్పులనే మరలా మరలా చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫారం 8 ద్వారా వేరొక నియోజకవర్గం ఓటర్లను బదిలీ చేయించడం కలకలం రేపుతుంది. అద్దంకి నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మిగతా 3లో





ఫిర్యాదు చేసినా ఇంకా తొలగించాల్సిన ఓట్లు, అక్రమాలు జరిగాయనేందుకు ఆధారం

## జెండా ఊపి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన నక్కా ఆనందబాబు



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం చిలుమూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంను మాజీ మంత్రి వేమూరు నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు జెండా ఊపి బుధవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తొలుత చిలుమూరులోనే ఉభయ లింగేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. చిలుమూరు దళితవాడ లో ఇంటింటికీ తిరిగారు.అనంతరం కొత్త చిలూముురు వెళ్లి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, జొన్నలగడ్డ విజయబాబు, మాజీ ఎమ్మెల్యే ముమ్మనెని వెంకట సుబ్బయ్య, జనసేన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, బొందలపాటి చలమయ్య, పబ్బిసెట్టి సత్య కుమార్,ఎస్ రాఘవరావు, మున్నంగి విజయ్ కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడియార స్తంభం కూడలిని గాంధీ చౌక్ నామకరణం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: కన్యకా అమ్మవారి గుడి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి గడియార స్తంభం సెంటర్ కి చేరుకొని శాసనసభ్యులు కోన రఘుపతి గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల లతో ఘనంగా నివాళులర్పించి గడియార స్తంభం సెంటర్ ని గాంధీ చౌక్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల శ్రీనివాసరావు, కొత్తమాసు సత్యనారాయణ, బుర్లె అనిల్, కోళ్లపూడి సురేష్, కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, నాలం నరేష్, పల్లపోతు దిలీప్, యారం మణి, ఇమ్మడిశెట్టి రాము, బుర్రంశెట్టి సుజిత్, శ్రీను, ఎండూరి రమేష్, పారేపల్లి చంద్, పుల్లయ్య గుప్తా కోళ్లపూడి బుల్లిబాబు , నాగవరపు అనిల్, బొమ్మిశెట్టి ప్రసాద్, బుర్లె గురునాథం , బొగ్గవరపు శివ, వనమా ఆదినారాయణ, కొల్లిపర శ్రీనివాసరావు, వి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నేతలు ఆర్థిక సాయం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలి గ్రామ శివారు కొత్తపాలెంలో గత శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన శిగిరిశెట్టి యానాది కుటుంబాన్ని జనసేన పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఉసా రాజేష్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు,ఉసా శివ నాగేశ్వరరావు,శివయ్య తదితరులు,బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులు,75 కేజీల బియ్యం,రూ 50 వేలు నగదును అందజేశారు.బాధిత కుటుంబానికి జనసేన పార్టీ అన్ని వేళల అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు దాది సీతారామయ్య,కాల్వ గుప్త,రమేష్,రంగా,గ్రామ ఉపసర్పంచ్ పద్దయ్య, తిరుమల రావులు వున్నారు.

# రాజకీయ నాయకులతో కలిసి ఈవీఎంలు పరిశీలించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పార్లమెంటు, శాసనసభ-2024 ఎన్నికలకు అవసరమైన ఈవీఎం యంత్రాలు కట్టుదిట్టమైన భద్రత మధ్య సిద్ధంగా ఉంచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈవీఎం యంత్రాలు వినియోగిస్తున్నామని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బాపట్ల జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు మించి 20% అదనంగా ఈవీఎం యంత్రాలు సమకూర్చుకోవాలని ఎన్నికల కమిషన్ సూచించిందన్నారు. ఈ నేపథ్యంలో 120 శాతంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం బాపట్లలో 1,812 బ్యాలెట్ యూనిట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే కంట్రోల్ యూనిట్లు 1,812 ఉంటే, 1,963 వివి ప్యాట్స్ యంత్రాలు నూట ముప్పై శాతం ఈవీఎం గోదాములో సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్నికల విధుల్లో ఉద్యోగులకు ఈవీఎం యంత్రాల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలన్నారు.ఇందుకోసం నియోజకవర్గానికి 20 చొప్పున యంత్రాలు వినియోగించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చిందన్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో 120 యంత్రాలను శిక్షణ కొరకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరపడానికే రాజకీయ పార్టీల సమక్షంలో ప్రతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆరు నియోజకవర్గాల ఈఆర్ఓ లు, ఈవీఎం గోడౌన్ జిల్లా నోడల్ ఆఫీసర్ సుధాకర్ బాబు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, కలెక్టరేట్ ఏవో కృష్ణకాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం రికార్డు స్థాయిలో జరుగుతోందనీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా అన్నారు. పట్టణంలోని 2, 3వ వార్డులో జగనన్న కాలనీ నివేశ స్థలలకు సంబంధించి రూపాయి ఖర్చు లేకుండా లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ లు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలు, పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని వైసీపీ ప్రభుత్వంలో అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారత పెరిగి, ఆర్థిక అంతరాలను తొలగించబడాయి అన్నారు. గతంలో ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. జగనన్న ఎన్నికల హమీలో భాగంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీల కతీతంగా నివేశన స్థలాలను అందజేశారని చెప్పారు. లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవడానికి ఆర్థిక సహకారం కావలసిన వనరులను సబ్సిడీపై అందించడం జరిగిందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి విజయా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ, కౌన్సిలర్ లు గోరికపూడి మాధవిఆనంద్,చదలవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైలు పేట కృష్ణుడు గుడిలో ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మాఘ మాసం విజయఏకాదశి సందర్భంగా బాపట్ల పట్టణం రైలుపేట లోని శ్రీ కృష్ణ మందిరంలో విశ్వహిందూ పరిషత్ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ గానామృతం, హరినామ సంకీర్తన నిర్వహించారు. రజని ముత్తయిదువులు కి పండు తాంబూలం అందించిన అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు, ఆల య కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# జయహో బీసీ డిక్లరేషన్ పై హర్షం



రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ,జనసేన ఆధ్వర్యంలో విడుదల చేసిన జయహో బీసీ డిక్లరేషన్ బీసీ లకు ఎంతో అద్భుతంగా వుందని రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో బీసీ నాయకులతో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి హయాంలో తగ్గించిన స్థానిక సంస్థల్లో రిజిస్ట్రేషన్ 34% పెంచుట,లక్షన్నర కోట్లతో బీసీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయింపు, చేనేత పై జీఎస్టీ తొలగింపు, బీసీలకు 50 ఏళ్ళకే 4 వేల పింఛన్ ఏర్పాటు, అనేక అణగారిన వర్గాలకు చెందిన వారి భవిష్యత్తు కోసం ప్రత్యేక పథకాలు ఇవ్వడం ఆనందంగా వుందని ఇంతటి మహోన్నత పథకాలు బీసీ లకొరకు ప్రవేశపెట్టిన తెలుగుదేశం,జనసేన అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వారిపవన్ కళ్యాణ్ కి రేపల్లె నియోజకవర్గం బీసి ల తరపున అభినందనలు తెలుయజేశారు..ఈ విలేకరుల సమావేశంలో జి.వి.నాగేశ్వరరావు,రాష్ట్ర పద్మశాలి,వడ్డెర సాధికార కమిటీ సభ్యులు తాడిపర్తి మల్లిఖార్జునరావు,బత్తుల గోపిరాజు,జిల్లా గౌడ,నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్లు చెన్ను నాగమల్లేశ్వరరావు,తంగెళ్ల మూడి సాయిబాబు,నియోజకవర్గ బీసీ సెల్ అద్యక్షులు పంతాని సాయి కుమార్,పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి డొక్కు వెంకట్(అయ్యా),నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు బొర్రా సూర్యరాజ్,కొడాలి సాంబశివరావు,రజక నేత నిజాంపట్నం వెంకట ఉమామహేశ్వరరావు, బద్దెల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో హేలా షారోన్



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్నిఆర్డిఓ హేల షారోన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మందులు ఇతర వసతులను సక్రమంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పట్టణంలోని అన్ని కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరుగుతున్నటు తెలిపారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చోరీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లపాలెం గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దొంగల బారిన పడింది. వివరాల్లోకి వెళితే చల్లపలెం నుండి రుద్రవరం వెళ్లే రహదారి వెంబడి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఈనెల 4వ తేదీన అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు సంతనూతలపాడు పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. బుధవారం సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించగా విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ పగలగొట్టి దానిలో ఉన్న రాగి వైరు, ఆయిల్‌ను దొంగలు తీసుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై సంతనూతలపాడు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# జిల్లా హాకీ సీనియర్ మహిళల జట్టు ఎంపిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: హాకీ ప్రకాశం అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ మహిళల హాకీ జట్టు ఎంపికలు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగాయి . ఈ ఎంపికలో జిల్లా నలుమూలల నుండి 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిపగల క్రీడాకారులను జిల్లా హాకీ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన హాకీ జట్టు ఈ నెల 8, 9, 10 తేదీలలో మైనంపాడు లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని కార్యదర్శి ఏ.సుందరరామిరెడ్డి తెలిపారు. జిల్లా జట్టు ఎంపికలను అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ టి.రవికుమార్, సభ్యులు పి.రవి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.ఎఫ్ కార్యదర్శి కే.వనజ, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గొడుగు మస్తాన్ పాల్గొన్నారని హాకీ ప్రకాశం జాయింట్ సెక్రెటరీ టి.రవికుమార్ (హాకీ రవి) తెలియజేశారు.

# వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం

**మొదటి పేజీ తరువాయి** వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో శతబ్దాల కల నెరవేరిందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా కలలుగన్న మన స్వప్నాన్ని మన కళ్ల ఎదుటే ఈరోజు పూర్తయిన పరిస్థితుల మధ్య ఆ టన్నెల్‌లో కాస్తంత ప్రయాణం చేస్తున్నప్పుడు నిజంగా ఇంతటి అదృష్టాన్ని నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటాను. ప్రకాశం, నెల్లూరు జిల్లా, కడప జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత, కరువు పీడిత మెట్ట ప్రాంత ప్రజలను, వారి దాహార్తిని తీరుస్తూ సాగు నీరు కూడా అందించే గొప్ప కార్యక్రమం ఈ ప్రాజెక్టు. ఈ పూల వెంకటసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును అప్పట్లో రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసి ప్రాజెక్టు పనులు మొదలు పెడితే, ఈరోజు ఆయన కొడుకుగా రెండు టన్నెళ్లను కూడా ఒక్కో టన్నెల్ దాదాపు 18 కి.మీ. పైచిలుకు ఉన్న ఈ టన్నెళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. మొదటి సొరంగాన్ని 2021 జనవరి 13న మన ప్రభుత్వ హయాంలో మనమే పూర్తి చేస్తే, రెండో సొరంగం పనులు కొద్ది రోజుల కిందటనే పూర్తి చేసి ఇవాళ జాతికి అంకితం చేస్తున్నామన్నారు. 30 మండలాల్లోని 15.25 లక్షల మందికి తాగు, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రకాశం జిల్లాలోని 23 మండలాలు, నెల్లూరు జిల్లాలోని 5 మండలాలు, కడప జిల్లాలోని 2 మండలాలు కలిపి మొత్తంగా 30 మండలాల్లోని 15.25 లక్షల మందికి తాగునీరు, 4.47 లక్షల ఎకరాలకు సాగునీటి పరిష్కారం చూపిస్తూ రెండు సొరంగాలు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు, వైఎస్ఆర్‌పి ఒంగోలు పార్లమెంటు సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైఎస్ఆర్‌పి ఎర్రగొండపాలెం సంగమయ్యకర్త తాటిపర్తి చంద్రశేఖర్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం సమన్వయకర్త అన్న రాంబాబు, మార్కాపురం శాసనసభ్యులు గిద్దలూరు సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు కందుకూరు సమన్వయకర్త బుర్రా మధుసూదన్, సంతనూతలపాడు శాసనసభ్యులు టీజేఆర్ సుధాకర్ బాబు, ఏపీఐఐసీ చైర్మన్ వైకాపా జిల్లా అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, దర్శి మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్‌పి సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాదాసు వెంకయ్య, కనిగిరి వైఎస్ఆర్‌పి సమన్వయకర్త డి.నారాయణ యాదవ్, యర్రగొండపాలెం ఎంపీపీ కిరణ్ గౌడ్, మేజర్ సర్పంచి చిత్తూరు హారిక, వైచర్లపల్లి సర్పంచి నాగుల కొండమ్మ, ఎంపిటిసి పులిగుజ్జు కుమారి, ఎంపీటీసీ పి. నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల అక్రమాలపై ఫిర్యాదు చేసినా చర్యల్లేవు

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. అద్దంకి నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పలు అవకతవకలకు పాల్పడుతున్నారని, అధికారులు కొన్ని రాజకీయ పార్టీలతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వేరొక నియోజకవర్గం నుంచి ఫారం 8 ద్వారా ఓటర్ల బదిలీ చేస్తున్నారని, దీనిపై తగు చర్యలు తీసుకోవలసినదిగా పలుమార్లు తమ దృష్టికి తీసుకురావటం జరిగిందని గొట్టిపాటి ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఇప్పటివరకు కిందిస్థాయి అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని, అక్రమ ఓట్లను తొలగించలేదని తెలిపారు. అద్దంకి పట్టణంలో బూత్ నెంబరు 155, 156లకు పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గం, దొడ్లేరు గ్రామంలోని బూత్ నెంబరు 52, 92, 94, 95, 96, 97 బూత్‌ల నుండి భారీ సంఖ్యలో ఫారం 8 ద్వారా ఓట్లను బదిలీ చేశారు. అయితే ఈ కింది పేర్కొన్న ఓట్లు అన్ని కూడా 22.10.2023 నాటి ముసాయిదా జాబితా విడుదల నాటికి కూడా ఆ గ్రామంలోని 52, 92, 94, 95, 96, 97 బూత్‌లలోనే నమోదు చేయబడి ఉన్నాయని ఆధారాలతో బయటపెట్టారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అద్దంకి నియోజకవర్గానికి అభ్యర్థిగా పెదకూరపాడు నియోజకవర్గం, దొడ్లేరు గ్రామానికి చెందిన పానెం హనిమిరెడ్డి అనే వ్యక్తిని డిసెంబర్ 11 నాడు ప్రకటించారు. అప్పటి నుండి అక్రమ ఓటర్ల బదిలీలకు తెరలేపి, స్థానిక మున్సిపల్ కమిషనర్, కొంతమంది స్థానిక నాయకులు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా కింది జాబితాలో పేర్కొన్న వ్యక్తుల ఆధార్ కార్డులను మున్సిపల్ కమిషనర్ సహాయంతో అద్దంకి పట్టణం 155, 156 బూత్‌లకు మార్చి, వాటిని ఆధారంగా చూపి, పెదకూరపాడు నియోజకవర్గంలోని దొడ్లేరు గ్రామానికి చెందిన ఓటర్లను అద్దంకి నియోజకవర్గానికి మార్చటం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో జాబితాలో పేర్కొన్న ఓటర్లు ఎవ్వరూ కూడా అసలు అద్దంకి నియోజకవర్గంలో నివసించడం లేదని ఆధార్ కార్డును మార్చుటకు అప్పటికప్పుడు అధికార పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ కుమ్మక్కై తప్పుడు ఆధారాలతో కమిషనర్ సిఫార్సు మేరకు మీసేవా కేంద్రాలలో మార్చి, దొడ్డిదారిన ఫారం 8 ద్వారా ఓట్లను దొడ్లేరు నుంచి అద్దంకి బదిలీ చేశారు. వారి అప్లికేషన్‌పై ఏవిధమైన విచారణ లేకుండా వారు అక్కడే నివాసం ఉంటున్నారని ధృవీకరించి ఓట్లను బదిలీ చేశారు. కానీ వైకాపా అభ్యర్థిని ప్రకటించడానికి ముందు కానీ, ప్రతి వారం ఈ.ఆర్.ఓ వద్ద జరిగే అన్ని రాజకీయ పార్టీల మీటింగులో కూడా ఈ ఫారం 8 విషయాన్ని దాచిపెట్టి ఎవరికీ తెలియకుండా జాగ్రత్తపడి తుది జాబితాలో ప్రచురించారు. ఈ ఓట్ల బదిలీ ద్వారా అద్దంకి మున్సిపాలిటీ లోని 155, 156 బూత్‌లకు మార్చిన ఓటర్లు ఎవ్వరూ కూడా గతంలో కానీ, ప్రస్తుతం కానీ అద్దంకి పట్టణంలో నివశించడం లేదని అంటున్నారు.

**ఆధారాలు ఇచ్చినా చర్యలు లేవు**

అద్దంకిలో జరిగిన ఓట్ల అక్రమాలలో ఈ ఏడాది జనవరి 23న ఈ.ఆర్.ఓ వద్ద జరిగిన అన్ని రాజకీయ పార్టీల సమావేశంలో ఆధారాలతో అందజేసినా చర్యలు లేవని ఎమ్మెల్యే గొట్టిపాటి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఎన్నికల అధికారికి జనవరి 29న ఫిర్యాదు చేశామన్నారు. కానీ దానిపై ఇప్పటివరకు ఏవిధమైన విచారణ జరుపలేదని, చర్యలు తీసుకొనలేదని పేర్కొన్నారు. అక్రమ ఓట్ల బదిలీ ద్వారా వచ్చినవి తొలగించలేదు. తాము ఫిర్యాదు చేసిన తర్వాత కూడా భారీ సంఖ్యలో అదే గ్రామం నుంచి వచ్చిన ఫారం-8లను తిరస్కరించారు. కానీ ముందుగా వచ్చిన 21 ఓట్లను అలాగే ఉంచారు. పలు దఫాలు దీనిపై ప్రశ్నించగా కంటి తుడుపు చర్య అన్నట్లు ఆ జాబితా నుంచి రెండు ఓట్లను తొలగించారు. యుద్ధ ప్రాతిపదికన విచారించి అక్రమ బదిలీ ఓట్లను తొలగించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి కోరారు.

# జగన్‌రెడ్డి దళిత జాతినే అవమానించాడు: పిల్లి మాణిక్యరావు

> మంత్రి సురేశ్‌కు చేసిన అవమానం దళితులకు చేసిన అవమానం
> తప్పు ఒప్పుకొని జగన్ దళిత జాతికి క్షమాపణలు చెప్పాలి.
> సురేశ్‌కు ఆత్మాభిమానం..ఆత్మగౌరవమున్నా మంత్రి పదవికి రాజీనామా చేయాలి
> మహనీయుడు అంబేద్కర్‌ను జగన్‌రెడ్డి గౌరవించడు సరే.. కనీసం తన కింద పాలేరుల్లా పనిచేస్తున్న దళితమంత్రుల్ని గౌరవించకపోతే ఎలా?
> మంత్రి సురేశ్.. యర్రగొండపాలెం ఇన్ ఛార్జ్ చంద్రశేఖర్ లను కిందకు పంపి, వారిస్థానంలో వై.వి.సుబ్బారెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మను కూర్చోబెట్టడం జగన్ రెడ్డి దళిత అహంకార పోకడకు నిదర్శనం

సూర్యప్రతినిధి, ఒంగోలు: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంగా నిర్వహించిన అబద్ధాల సభ సాక్షిగా దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ ను అవమానించడం ద్వారా జగన్ రెడ్డి దళితజాతినే అవమానించాడని, దళిత ఓట్లతో ముఖ్యమంత్రిని అయ్యాననే కనీస విజ్ఞతకూడా లేకుండా వ్యవహరించాడని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదిమూలపు సురేష్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో దళిత మంత్రిని ముఖ్యమంత్రి అవమానించిన తీరు నిజంగా మొత్తం దళితజాతికే తీవ్ర అవమానకరం అన్నారు. తన పక్కన కూర్చున్న మంత్రిని లేపి బయటకుపంపి, నిలువు కాళ్లపై వేదిక కింద నిలబెట్టడం తీవ్ర ఆక్షేపణీయం. దళితుల్ని చంద్రబాబు ఏనాడూ ఏమీ అనకపోయినా, వారిని అమితంగా గౌరవిస్తున్నా జగన్ రెడ్డి తన సాక్షి మీడియాలో లేనిపోని విషప్రచారం చేసి, దళితుల్ని టీడీపీకి దూరంచేయడానికి ప్రయత్నించాడు. కానీ నేడు జగన్ రెడ్డి మంత్రి ఆదిమూలపు సురేష్ పై వ్యవహరించిన తీరుకి ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి తన తప్పు ఒప్పుకొని మంత్రి ఆదిమూలపు సురేష్ కు, దళితజాతికి క్షమాపణ చెప్పాలి. సురేష్ కూడా తనకు జరిగిన అవమానంపై చొక్కావిప్పి నిరసన తెలిపి మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. జగన్ రెడ్డి హయాంలో దళితులపై జరిగిన దాడులు.. హత్యలు.. అత్యాచారాలు దాదాపు 500కు పైగా ఉన్నాయి. వీటి గురించి మాట్లాడితే జగన్ రెడ్డి ఎన్నోసార్లు దళితజాతికి క్షమాపణ చెప్పాలి. కానీ దళితజాతిపై జరిగిన దారుణ ఘటనలపై ముఖ్యమంత్రి ఏనాడూ స్పందించిన పాపాన పోలేదు అన్నారు. గతంలో జగన్ రెడ్డి వలన డాక్టర్ సుధాకర్ ఉదంతం నుంచి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని ప్రజల సాక్షిగా అవమానించడం, మంత్రి విశ్వరూప్ ను మోకాళ్లపై నిలబెట్టిన ఘటనలపై సాటి దళితమంత్రులు నాగార్జున, సురేష్ లాంటి వారు గతంలోనే స్పందించి ఉంటే, నేడు జగన్ రెడ్డి అహంకార పోకడ వారిదాకా వచ్చేదికాదు అన్నారు. సురేష్ కు జరిగిన అవమానంపై ప్రతిపక్షనాయకుడినైనా నాకే కోపంగా ఉంది. అలాంటిది సురేశ్ ఏమాత్రం చలనం లేకుండా బొమ్మలా ఊరుకోవడం ఆశ్చర్యంగా ఉంది. చంద్రబాబు పర్యటనను నిరసిస్తూ చొక్కాలు విప్పి రోడ్లపైకి వచ్చి గంతులేసిన సురేష్ కు నేడు తన ఒంటిపై ఉన్నా చొక్కావిప్పి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఎందుకు నిరసన వ్యక్తం చేయడు అని ప్రశించారు. తన నియోజకవర్గంలో జరిగిన సభలో తనకు ఎందుకు చోటివ్వలేదని సురేశ్..జగన్ రెడ్డిని నిలదీస్తే, అతనికి మేం కూడా మద్ద తు ప్రకటిస్తాం. సురేశ్ తోపాటు,యర్రగొండపాలెం ఇన్ ఛార్జ్ గా జగన్ నియమించిన న తాటిపర్తి చంద్రశేఖర్ని సభావేదికపై లేకుండా వెళ్లగొట్టిన జగన్ రెడ్డి, తన వర్గం వారైన వై.వి.సుబ్బారెడ్డికి, బూచేపల్లి వెంకాయమ్మకు సీట్లిస్తారా అని నిలదీశారు. మంత్రులు ఆదిమూల పు సురేష్ నాగార్జునలు తక్షణమే జగన్ రెడ్డి తమకు క్షమాపణ చెప్పేలా ఒత్తిడి తేవాలి. లేకుంటే తమ పదవులకు రాజీనామా చేసి, తమకు ఆత్మగౌరవం..ఆత్మాభిమానం ఉన్నాయని, తాము నిజమైన దళితులని నిరూపించుకోవాలని మాణిక్యరావు సూచించారు.

# జనం మెచ్చిన నాయకుడు.. జనార్ధనుడు

**మొదటి పేజీ తరువాయి** గుర్తుంచుకొని నేడు ఆయన రాక కోసం ఎదురుచూస్తున్నారు. ఒంగోలు నియోజకవర్గ సమస్యలు పరిష్కారం కావాలన్నా ప్రజలకు కష్టాలు దూరం కావాలన్నా దామచర్ల జనార్ధన్ ఎమ్మెల్యేగా ఉంటేనే సాధ్యమవుతాయనే నిర్ణయానికొచ్చారు. విద్యావంతులు ఉన్న నియోజకవర్గం కావడంతో దామచర్ల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి, నేటి అభివృద్ధిని బేరీజు వేసుకుంటూ ఉద్యోగస్తులు, యువకులు, మేధావులు, మహిళలు దామచర్ల జనార్ధన్ ఎమ్మెల్యేగా ఉంటేనే ఒంగోలు నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి సాధించిందని ఆయనకు మరోసారి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలనే నిర్ణారణకు వచ్చేశారు.

**బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీతో జనంలోకి...**

అధిష్టానం నిర్దేశించిన బాబు బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీని ఒంగోలు నియోజకవర్గంలో విజయవంతం చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు దామచర్ల జనార్దన్. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళుతున్న తరుణంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి దామచర్ల నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. ముఖ్యంగా మహిళలు అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగు వేయకుండా దామచర్లతో కలిసి ముందుకు అడుగులు వేయడం బట్టే దామచర్ల గెలుపు లాంఛనమే అనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

**జనం కోసం జనార్థన్‌తో 'మా ఇంటి బిడ్డొచ్చాడు'**

ఒంగోలు నియోజకవర్గం ప్రజల సమస్యలను, వారి కష్టాలను తెలుసుకునేందుకు టిడిపి ఒంగోలు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ చేపట్టిన జనం కోసం జనార్ధన్ కార్యక్రమానికి ప్రజల నుంచి అశేషప్రజాదరణ లభిస్తుంది. దామచర్ల పర్యటించిన ప్రతి ప్రాంతంలో వృద్ధులు, యువకులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు తమ సొంత బిడ్డను ఆదరించినట్లు జనార్ధన్‌ను ఆదరిస్తున్నారు. తమ బిడ్డొచ్చాడు అంటూ వారి కష్టాలను చెప్పుకుంటూ వారి బాధలు తీరాలంటే మీతోనే సాధ్యమని కావున మేమంతా మీతోనే ఉంటాం మీ గెలుపులో భాగస్వాములు అవుతామని ఆశీర్వాదాలు ఇస్తున్నారు.

**భర్త ఆశయంలో భాగస్వామ్యమై 'నారీ కోసం నాగసత్యలత'**

భర్త దామచర్ల జనార్ధన్ ఆశయంలో తాను భాగస్వామై ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి తామున్నామనే భరోసా ఇచ్చేందుకు జనార్ధన్ సతీమణి నాగసత్యలత ప్రజాబాట పట్టారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు ఆమె చేపట్టిన 'నారీ కోసం నాగసత్యలత' కార్యక్రమానికి మహిళలు నీరాజనం పడుతున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను తెలుసుకొని వారికి తాము అండగా ఉన్నామని ధైర్యం చెబుతూ నాగసత్యలత ప్రజల కోసం ముందుకు వెళుతున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో నాగసత్యలత చేస్తున్న కృషికి మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నిత్యం ప్రజలకు అండగా....**

ఒంగోలు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ నిత్యం ప్రజల్లోనే ఉండి వారికి అండగా నిలుస్తున్నారు. ఆయన వెంటే జనం నడుస్తున్నారు. ఆయన ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు నీరాజనం పడుతున్నారు. ఆర్థికంగా చితికిపోతూ రోజువారి జీవనం కోసం పోరాటం చేసే చిరు వ్యాపారుల సమస్యలను తెలుకొన్న దామచర్ల జనార్ధన్ ఎవరూ ఎప్పుడు చేయని విధంగా 300 మందికిపైగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేసి వారి జీవన భృతికి అండగా నిలిచారు. వర్షాలు కురిసిన సమయంలో ఒంగోలు శివారు ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు పడుతున్న బాధలను గుర్తించిన దామచర్ల జనార్ధన్ ఆ ప్రాంతాల్లో పర్యటించి వారికి కావాల్సిన తాగునీరు, వైద్య సహాయం, ఆహారపు ఏర్పాట్లు అందజేసి వారందరికి పెద్దన్నగా నిలిచారు. ఒంగోలులోని పేదలకు గతరెండేళ్ల నుంచి డిజెఆర్ ట్రస్టు ద్వారా నిత్యావసరాలు అందిస్తూ వారి కుటుంబ సభ్యునిగా, అన్నగా అండగా ఉంటూ వారికి ధైర్యం కల్పిస్తున్నారు. ఒంగోలు నియోజకవర్గంలో పర్యటిస్తున్న దామచర్ల జనార్ధన్‌కు ప్రజల నుంచి మద్దతు లభిస్తుంది. ఎటుచూసినా డిజె నినాదాలతో ఆయన పర్యటించిన ప్రాంతాలు మారు మోగుతున్నాయి. తామంతా దామచర్ల వెంట అంటూ ప్రజలు జయహో జననేత జనార్ధన్ అని అంటున్న తరుణంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గంలో దామచర్ల జనార్ధన్ విజయకేతనం ఎగరవేయనున్నారు.

# అసమగ్ర ప్రాజెక్ట్‌కు అట్టహాస ప్రారంభోత్సవం

**మొదటి పేజీ తరువాయి** చంద్రబాబు మానసపుత్రిక వెలిగొండ ప్రాజెక్ట్. 2014 నుంచి 2019 వరకు నిరంతరాయంగా ప్రాజెక్ట్ పనులు జరిగేలా చంద్రబాబు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని చెప్పారు. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే వెలిగొండ 2020 నాటికే పూర్తయ్యేదని, జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండేవని పేర్కొన్నారు. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లకాలం వృథా చేసి, చివరకు ఎన్నికల ముందు పూర్తికాని ప్రాజెక్టును ప్రారంభించడం నిజంగా ఆయన సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. కుప్పంలో కూడా హంద్రీనీవా బ్రాంచ్ కాలువకు నీళ్లువదిలే సందర్భంలో కూడా ముఖ్యమంత్రి ఇలానే డ్రామాలు ఆడారని ఆరోపించారు. మరో 45 రోజుల్లో జగన్ రెడ్డి, అతని ప్రభుత్వ డ్రామాలకు తెరపడుతుందన్నారు.

పెద్దారవీడు, అర్ధవీడు, మార్కాపురం మండలాల్లో 11 ముంపు గ్రామాలున్నాయి. ఒక్కోరైతుకి రూ.12.50 లక్షల చొప్పున 7 వేల మంది రైతులకు రూ. 1500 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. జగన్ రెడ్డి హాయంలో ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.10 వేల కోట్లకు పెరిగింది. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇంకా రూ.4 వేల కోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. 4 ఏళ్ల 9 నెలల పాటు వెలిగొండ ప్రాజెక్ట్ ముఖం చూడని జగన్ రెడ్డి, ఇప్పుడు హడావుడిగా పనులు పూర్తికాకుండానే ప్రాజెక్ట్ ప్రారంభించడం ఎన్నికల్లో లబ్ది కోసమేనని ప్రజలకు అర్థమైందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోతే పట్టించుకోని ముఖ్యమంత్రి ప్రాజెక్టులు ప్రారంభిస్తుంటే పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలు ఫక్కున నవ్వుతున్నారని దుయ్యబట్టారు.

## సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే కేపి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి నేడు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో జాతికి అంకితం చేసేందుకు విచ్చేసిన మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని గిద్దలూరు ఇన్చార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగర్జున రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నలమాల తిరుపతిరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, బాపట్ల పార్లమెంటు అభ్యర్థి నలమాల తిరుపతి రావు బుధవారం మార్టూరు గన్నవరం రోడ్లో సీతా రామయ్య కళ్యాణ మండపంలో దాసరి వంశీకృష్ణ వెడ్స్ పవిత్ర వివాహ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మానసిక వికలాంగులకు అన్నదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాచర్ల రోడ్ నందు ఉన్న మానసిక వికలాంగులకు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా ప్రచార కన్వీనర్ కాసులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు కే.ప్రవీణ్ గౌడ్, జిల్లా ఓబిసి కార్య దర్శి నున్న వీర చక్రం పాల్గొన్నారు.

## పేస్‌లో డిజైన్ థింకింగ్ ఫర్ ప్రాబ్లమ్ సాల్వింగ్‌పై వర్క్‌షాప్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజిలో విద్యార్థులకు డిజైన్ థింకింగ్ ఫర్ ప్రాబ్లమ్ సాల్వింగ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జె.వెంకట రమణ, ఇన్నోవేషన్ అంబాసిడర్, డిజైన్ థింకింగ్ యం.జానకి రామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకట రమణ మాట్లాడుతూ సమస్యను ఎలా గుర్తించాలి, దానిని అధ్యయనం చేసి ఐడియాను ఎలా రాబట్టాలి, వచ్చిన ఆలోచనను ఎలా పరిష్కరించాలని, వివిధ రకాల పద్ధతులను మార్కెట్‌లోకి ఎలా తీసుకొనిపోవాలి? అనేది కూలంకుషంగా మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఎంబిఎ విభాగాధిపతిరాలు డా.టి.మేరిజోన్స్ పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధిని గుర్తుంచుకోవాలి : ఎంపీ మోపిదేవి





నిజాంపట్నం, మేజర్ న్యూస్ : కార్పొరేట్ పాఠశాలల తల తన్నే విధంగా అన్ని హంగులతో ప్రభుత్వ పాఠశాలలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలియజేశారు. మండలంలోని కొత్తపాలెం పంచాయితీలో పెద్దూరు గ్రామంలో సుమారు 96 లక్షల వేయంతో విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ఎంపీ బుధవారం ప్రారంభించారు. ముందుగా నక్షత్ర నగర్ కొత్తూరు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో గ్రామాలలో సిసి రోడ్లను ఎంపీ మోపిదేవి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఈవూర్ గణేష్ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన మొదలు హామీలు ఇచ్చిన నవరత్నాలు పథకాలన్నీ అమలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కొత్తపాలెం పంచాయితీకి ఏదో చేయాలని భావించి 47 కోట్ల రూపాయల వ్యాయంతో గ్రామాలలో మౌలిక వసతులు కల్పించామన్నారు. గ్రామంలో విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని నా తల్లిదండ్రుల పేరుతో రెండు ఎకరాల భూమిని నా సొంత నిధులతో కొనుగోలు చేసి నాడు నేడు కింద 60 లక్షలు ఎంపీ నిధులు 36 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.చంద్రబాబు నాయుడు నిన్న బీసీ సదస్సు పెట్టి అన్ని పదవులా బీసీలకు 90% ఇచ్చామని చెప్పటం హాస్యపదంగా ఉందన్నారు. ఎంత మంది బీసీలకు జిల్లా పరిషత్ లో, మంత్రివ ర్గంలో తీసుకున్నారు, రాజ్యసభకు ఎంతమంది బీసీలను పంపించారు చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఓడిపోయిన నన్ను నాతో పాటు మరో నలుగురు బీసీలను రాజ్యసభకు పంపించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. మీరంతా సంక్షేమ పథకాలను, అభివృ ద్ధిని దృష్టిలో పెట్టుకుని మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటే మంచి పరిపాలన అందిస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈ ఊరు గణేష్, ఎంపీపీ మోపి దేవి నిర్మల హరినాథ్ బాబు, స్థానిక సర్పంచ్ కొక్కి లిగడ్డ రవి, మండలంలోని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, మహిళలు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అరవపల్లి తిరునాళ్లకు ప్రతిష్ట బందోబస్తు





రేపల్లె, మేజర్‌న్యూస్: శివరాత్రి మహా పర్వ దినము సందర్భంగా అరవపల్లి లో వెంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ళ సందర్భంగా దేవాలయము వద్ద , పార్కింగ్ వద్ద భక్తుల సౌకర్యం కోసము తీసుకోవలసిన జాగ్రత్తలు దేవాలయ అధికారులతో కలసి సీఐ యమ్ నజీర్ బేగ్ యస్ ఐ హరిబాబు పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. అనంతరం సి ఐ మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో వచ్చు సందర్భంగా జేబు దొంగలు సంచరించే ప్రమాదము ఉన్నదని, భక్తులు వారి వద్ద ఉన్న నగలు, డబ్బులు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.ఎవరి పైన అను మాన ము ఉన్నచో వెంటనే దేవాలయము ఎడమ వైపున పోలీస్ వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం కు తెలుప వలసి నది గా సూచించారు. తిరునాళ్లకు వచ్చే భక్తులు ట్రాఫి క్ నిబ ంధనలు పాటించాలని సూచించారు. వాహనా లు కూడా పోలీసు వారు సూచించిన ప్రదేశాల్లోనే పార్కింగ్ చేసుకోవా లని పోలీస్ వారికి భక్తులందరూ సహకరించాలని సిఐ కోరారు.

# బాల్య వివాహరహిత మండలంగా తీర్చిదిద్దాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల స్టేక్ హెూల్డర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి సంస్థ కోఆర్డినేటర్ అడుసుమల్లి ప్రభాకర్ రావు అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులుగా తహసిల్దార్ నిర్మలానందబాబా ,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యారం వనజ , సూపర్వైజర్ నాగ మల్లేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ కార్యక్ర మంలో తసిల్దార్ నిర్మలానంద బాబా మాట్లాడుతూ బాల్యవి వాహాల నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని, మన కర్లపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దటానికి ప్రతి ఒక్క అధికారి నిబద్ధతతో, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి గ్రామా లలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ, బాల్య వివాహ నిర్మూలనకు కృషి చేయాలని సూచిం చారు.ఎంపీపీ యారం వనజ గారు మాట్లాడుతూ మాట్లాడు తూ బాల్యవివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని ఎవరైతే బాల్య వివాహాలు చేస్తారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దీని కొరకు అధికారులందరూ కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతిని ధు లు బడుగు కిషోర్, మర్రిపాల నాగరాజు,మల్లెల సరిత, మం డలంలోని అంగన్వాడీ టీచర్స్,మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## భేటి బచావో భేటి పడావో



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: భేటి బచావో భేటి పడావో కార్యక్రమంలో భాగంగా పిట్టలవాని పాలెం మండలం లోని చందోలు ఖాజీపాలెం సెక్టర్లోఆడపిల్ల లను కన్న తల్లులకు అభినందనలు తెలుపుతు సీడీపీ ఓ శైలజ,సూపర్ వైజర్ అరుణ కుమారి,వాకరాధా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగనన్నను కలిసిన తాడిపర్తి చంద్రశేఖర్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో జాతికి అంకితం చేసేందుకు విచ్చేసిన అపర భగీరదుడు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాడిపత్రి చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు వాస్తవ్యులు కీర్తిశేషులు నాయుడు ప్రవీణ్ కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం భార్య నాయుడు అశ్విని కుమారుడు నాయుడు సిద్ధార్థ, ఆంజనేయ చౌదరి, కుమార్తె కావ్య చౌదరిచే బుధవారం అమ్మ ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలిపారు.

## ఆల్ ఇండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటీషన్ అవార్డు పొందిన కోమలి విద్యార్థి



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటీషన్ లో పిట్టలవానిపాలెం మండలం కోమలి గ్రామ నివాసి అయిన కంచర్ల రాజు తనయుడు ధనరాజ్ కి డ్రీమ్ యంగ్ చిల్డ్రన్స్ ఆర్ట్ అకాడమీ విజయవాడ వారు కె.ఎల్. యూనివర్సిటీలో నిర్వహించిన చిల్డ్రన్ ఆర్ట్స్ కాంపిటీషన్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గోల్డ్ మెడల్, ప్రశంస పత్రాన్ని ఇచ్చారని తెలిపారు.ధన్ రాజు కి ఆర్ట్స్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టీడీపీలో చేరిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామ ఉపసర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వావిలేటిపాడు గ్రామ ఉపసర్పంచ్ రమాదేవితో పాటు మరో కొంత మంది టిడిపిలోకి ఎమ్మెల్యే స్వామి సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలన బాగా లేకపోవడం వల్ల ఆ పార్టీకి గుడ్ బై చెబుతూ నట్లు ఆ గ్రామ ఉపసర్పంచ్ రమాదేవి పేర్కొన్నారు.

## పొగాకు పంట పరిశీలన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని విట్టలాపురం గ్రామంలో నవులూరి సురేంద్రమోహన్ రావు సిటిఆర్ఐ వారి విత్తనోత్పత్తి పొలంను, సంస్థ డైరెక్టర్ డా.మాగంటి శేషు మాధవ్, కందుకూరు సిటి ఆర్ఐ హెడ్ డా.ఎం.అనురాధ, సైంటిస్ట్ డా.కే.గంగాధర, విత్తనోత్పత్తి సాంకేతిక సిబ్బంది లక్ష్మణ్ సందర్శించి రైతు సురేంద్రమోహన్ సూచనలు ఇచ్చారన్నారు.

## కోలాహలంగా దేవతామూర్తుల గ్రామోత్సవం

### - హనుమంత వాహనంపై ఊరేగిన స్వామివార్లు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన హనుమంతవాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణ స్వామి వార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం అలంకరించిన హనుమంతవాహనంపై స్వామివార్లను ప్రతిష్టించి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదశర్మ ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ ఇఓ గిరిరాజు నరసింహబాబు ఉభయదాతలు చావాప్రభాకర్ దంపతులు భువనగిరి వెంకట బాలసుబ్రహ్మణ్యం దంపతులు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాలలో మేళతాళాలు బాణసంచా పేలుళ్లమధ్య భక్తుల గోవిందనామస్మరణతో గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిధంగా అయిద వరోజు బుధవారం ఉదయం స్వామివారికి ఉభయదాతలు నల్లగొండజిల్లా నకరికల్ వాస్తవ్యులు వేమవరపు నరసింహులు శ్రీమతి వెంకటరత్తమ్మ దంపతులు వివిధ రకాల పూజలు హెూమాలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి నిర్వహించి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె.చినఆదినారాయణ, ఇఓ జి.నరసింహబాబు, ఉభయదాతలు చావాప్రభాకర్ దంపతులు, భువనగిరి వెంకట బాలసుబ్రహ్మణ్యం దంపతులు కుటుంబసభ్యులు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం: ఎంపీటీసీ తాండ్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు ఆరోగ్య సురక్ష క్యాంప్లో అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు ,బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సురక్ష ఒక వరం అని కొనియాడారు. పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం అందించే వైద్యులు కూడా గ్రామ స్థాయి లోకి అందుబాటులో వస్తున్నారు . గ్రామస్తులు అందరూ ఇలాంటి వైద్య శిబిరాలను ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు. సురక్ష 2 శిబిరంలో జరుగుతున్న వైద్య సేవలను పరీక్షా కేంద్రాలను ఎంపీటీసీ తాండ్ర వైద్యది కారులతో కలిసి పర్యవేక్షించారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో పాల్గొని తన గ్రామస్తులకు వైద్యం అందిస్తున్న వైద్యులకు అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఏర్పాట్లను సౌకర్య వంతంగా చేసిన పంచాయతీ సిబ్బంది కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కర్లపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గోపీనాథ్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ గిరిధర రెడ్డి,ఎమ్ డి జనరల్ లతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది జాషువ, ఇసాక్ మొదలగు వారు మరియు పంచాయతీ సెక్రటరీ పి వెంకటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం నీటిమీద రాతలే



పిట్టలవానిపాలెంమేజర్‌న్యూస్: మండలంలోని ప్రకృతి వ్యవసాయం నీటిమీద రాతల కాగితాలకి పరిమితమైంది. ప్రకృతి వ్యవసాయం ద్వారా క్రిమి సంహారం ఎలాంటి పురుగుమందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కోట్ల ధనం వెచ్చించి జిల్లా స్థాయి నుండి మండల గ్రామస్థాయి వరకు జీతాల రూపంలో అందజేస్తుంది. అయితే అధికారుల నిర్లక్ష్యంతో ప్రకృతి వ్యవసాయం పథకం నేల పాలవుతుంది. మామూలు మత్తులో జిల్లా స్థాయి అధికారులు ములుగుతు ప్రకృతి వ్యవసాయం సాగుపై కన్నెతి చూడటం లేదని మండల ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ ఇది పిట్టలవానిపాలెంమండలంలోని అల్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పంట పొలాల్లో వెరిఫికేషన్ బుధవారం జిల్లాస్థాయి పిడి అధికారులు వచ్చినప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా పాత్రికేయులకు ఎలాంటి సమాచారం కూడా లేకుండా మొక్కుబడిగా మంత్రంగా నిర్వహిస్తున్న యూనిట్ ఇన్చార్జి వరదానం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న సిబ్బంది పాత్రికేయులకు సమాచారం ఇస్తే వీరి లోపాలు ఎక్కడ బయట పడతాయి అన్న భయంతోగుట్టు చప్పుడు కాకుండా రెండో కంటికి తెలియకుండా ప్రకృతి వ్యవసాయం సమావేశాలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత కూలింగ్ వాటర్ పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం వారి ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎప్పటిలాగేఈ సంవత్సరం కూడా కుందూరు రమణారెడ్డి (రెడ్డి సంఘం రూరల్ అధ్యక్షుడు), ఎస్.వడివేలు రెడ్డి(శాంతి స్వీట్స్, బేకరీ) సహకారంతో శ్రీశైలంలో ఉన్నటువంటి శివుని దర్శనం కోసం కాలినడకన వెళ్ళు శివ స్వాములకు, శివ భక్తులకు ఉచిత మినరల్ కూలింగ్ వాటర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, మార్కాపురం పట్టణ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకట రామిరెడ్డి, కందుల లక్ష్మి రెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, జీ.వి.నారాయణ రెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, చదలవాడ రామిరెడ్డి, రావి చెంచి రెడ్డి బట్టగిరి రంగారెడ్డి, రెడ్డి సంఘం సోదరులు సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి సాధ్యం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టి డిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ సూచనల మేరకు తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో లోను సూపర్ సిక్స్ పథకాలనును ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కర పత్రాలు పంపిణీ చేశారు. బుధవారం కొత్తపాలెం పర్యటించి ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడు తూ రాష్ట్రం లో ప్రజా సంక్షేమం అభివృద్ధి జరగాలంటే తెలు గుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ రామరాజ్య స్థాపన కోసం తెలుగుదేశం జనసేన పార్టీలను ఆదరించి అండగా నిలబడి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పం టాని మురళీధర్ రావు, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్ర టరీ తాతా ఏడుకొండలు,టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ , రేపల్లె రూరల్ మండల టీడీపీ అధ్యక్షు లు రేపల్లె రామాం జనేయులు, రేపల్లె టౌన్ జనసేన అధ్యక్షు లు రాసంశెట్టి మహేష్, దేవగిరి శంకర్, దండుప్రోలు వెంకటే శ్వరావు (డీవీఆర్), దండుప్రోలు పిచ్చయ్య, మరక ముసల య్య, తెలుగుదేశం-జనసేన పార్టీల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



# రైతులకు జగన్ మార్క్ సంక్షేమం... వారికి ఊరటగా ఎకౌంట్ లోకి డబ్బులు జమ

బాపట్ల, మేజర్‌న్యూస్: రైతులకు పెట్టుబడి రాయితీ నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లి నుంచి బటన్ నొక్కి ప్రారంభిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.జిల్లాలో రైతులకు నగదు పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్, శాసనసభ్యులు కోన రఘుపతి, కరణం బలరాం కృష్ణమూర్తి, ఇన్చార్జీలు, రైతులు పాల్గొన్నారు.





# వాడి వేడిగా మండల పరిషత్ సమావేశం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకటలలితా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఎజెండా లోని అంశాలను సూపర్డెంట్ జలజ చదువుతున్న నేపథ్యంలో కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీం అధికారులపై,ప్రజా ప్రతినిధులపై ప్రశ్నల వర్షం కురిపించారు.అధికార పార్టీ నాయకుల తప్పులను ఎత్తిచూపుతూ,నాయకులే ఖజానాను ఖాళీ చేశారని సలీం ఆరోపించారు.ఎజెండా అంశంగా లేకుండా,ఎంపీటీసీ సభ్యులకు తెలియకుండా మంత్రి పేరు వాడుకుని కార్యాలయం మరమ్మత్తుల నిమిత్తం ఏకంగా రూ 14 లక్షలు దోసుకుతీన్నారని ఆయన విమర్శించారు.ఎవరికి వారు ఇష్టానుసారం వారికి తగిన రీతిలో బిల్లులు పెట్టుకుని డబ్బులు డ్రా చేసుకున్నారని,అలా ఎలా చేస్తారని ప్రశ్నిస్తే మంత్రి పేరు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు.పల్లేకొన ఎంపీటీసీదున్నా తిరుపతి బాబు మాట్లాడుతూ తన గ్రామానికి చేతి పంపులు కావాలని అడుగుగా,ప్రస్తుతానికి మూడు చేతి పంపులకు మాత్రమే డబ్బులు ఉన్నాయని పలికిన ప్రజా ప్రతినిధులు,ఏకంగా ఎంపీడీవో కార్యాలయం మరమ్మత్తుల నెపంతో రూ 14 లక్షలు ఎలా డ్రా చేశారన్నారు.15వ ఆర్థిక సంఘం నిధులను ఎంపీడీవో,ఎంపీపీ మరికొందరు ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ లకు తెలియకుండా దోసుకున్నారని,ఎందు నిమిత్తం ఖర్చు చేశారో చెప్పాలని ప్రశ్నించటంతో సభ రసాభాసగా మారింది.దీనిపై ఎంపీటీసీ తిరుపతి బాబు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇవ్వకుండా సభను మధ్యలోనే అర్ధాంతరంగా ముగించుకుని వెళ్లిపోయా రు.దీంతో సభలో ఉన్న తదితర సభ్యులు,పలు శాఖల అధికారులుసమావేశంలో నుండి బయటకు వెళ్ళిపోయారు.

# అన్ని వర్గాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**- టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి - టీడీపిలోకి కొనసాగుతున్న వలసలు**





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో వైసీపి నుండి టీడీపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. సీ.ఎస్.పురం మండలం చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన 31 కుటుంబాలు వైసీపి వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం టీడీపీలో చేరారు. అలాగే హనుమంతునిపాడు మండలం వేములపాడుకు చెందిన 7 కుటుంబాల వారు వైసీపి వీడి టీడీపిలో చేరారు. టీడీపిలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే తెదేపాతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపిని గెలిపిస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందన్నారు. గత 5 సంవత్సరాలలో ఎన్నడూ చూడని అరాచకాలు, విధ్వంసాలు, కూల్చివేతలు, దోపిడీ, అక్రమాలతో రాష్ట్రంలో అలజడి సృష్టించారని అన్నారు. వైసీపికి ఓటు వేస్తె విధ్వంసానికి నాంది పలికినట్లేనని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బి.వెంగయ్య, ఎస్.తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ తోడేటి పెద అల్లూరయ్య, జి.వెంకట్రామరాజు, చావా సుబ్బయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, దాసరి మల్లిఖార్జున, ఎస్.వెంకటేశ్వర్లు, ఎన్.మాలకొండయ్య, ఎమ్.నరసింహరాజు, తోడేటి గోపి, వి.వెంకటనారాయణ, చావా శేఖర్, బ్రహ్మం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్ని సమస్యలకు పరిష్కారం

**ఎమ్మెల్యే గొట్టిపాటి**

అద్దంకి, మేజర్‌న్యూస్: అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



అన్నారు. కొరిసపాడు మండలం రాచపూడి గ్రామ ఎస్సీ కాలనీవాసులతో బుధవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



చేశారు. నూతనంగా నిర్వహిస్తున్న చర్చి నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు పలు సమస్యలు వివరించారు. స్మశాన వాటిక ఏర్పాటు, ఇంటింటికి మంచినీటి కులాయి వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో స్మశాన వాటిక ఏర్పాటుతోపాటు ఇంటింటికి కులాయి ఏర్పాటు చేయిస్తానన్నారు. రాబోయేది తెదేపా జనసేన ప్రభుత్వమేనని అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకువెళ్తానని ఎమ్మెల్యే అన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

పొదిలి, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి బుధవారం స్థానిక 20వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు

**మా నాన్నను గెలిపించండి.. అభివృద్ధి చేస్తారు**

**మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి**



సయ్యద్ ఇమామ్ సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు షేక్ సులేమాన్ మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహీద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రొల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మునిగిపోయే పడవ

- **చంద్రబాబును గెలిపించుకుంటేనే భవిష్యత్తు**
- **పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో నుచ్చుపోదలో 40 కుటుంబాలు టిడిపిలో చేరిక**
- **నుచ్చుపొద ఉపసర్పంచ్‌తో పాటు ఐదుగురు వార్డుసభ్యులు వైసీపీ వీడి టిడిపిలో చేరిక**
- **టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్ర**

పామూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ లాంటిదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని నుచ్చుపొద గ్రామంలో 40 కుటుంబాలు వైసీపి వీడి టిడిపిలో చేరారు. బుధవారం సాయంత్రం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైసీపీ వీడి టిడిపిలో చేరిన వారికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, ఐదు మంది వార్డు సభ్యులు వైసీపీ వీడి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న అరాచక పాలన ప్రజలకు నచ్చకపోవడంతో చంద్రబాబు సిద్ధాంతాలు నచ్చి ప్రజలు అనేకమంది వైసీపీ వీడి టిడిపిలోకి వస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆరెకొండ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వైసిపి నుండి టిడిపిలో భారీ చేరికలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు సారధ్యంలో కనిగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంపై నమ్మకంతో మండలంలో వైసిపి నుండి తెలుగు దేశంలో వలసల పర్వం కొనసాగుతున్నది. బుధవారం మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ సహా 31కుటుంబాలు గ్రామానికి చెందిన మాజీఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య నేతృత్వంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో మాజీఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరిగిన కార్యక్రమంలో టిడిపిలో చేరినవారికి పార్టీకండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ప్రస్తుత వైసీపీ సైకో ప్రభుత్వ అరాచక విధ్వంస కక్ష్యపూరిత అవినీతి దోపిడీ ప్రభుత్వానికి స్వస్తిపలికి చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రామరాజ్య సంక్షేమ ప్రభుత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని టీడీపీలో ప్రతిఒక్కరికి సముచిత స్థానం గుర్తింపు ఉంటున్నదని తెలుగుదేశం ప్రకటించిన సూపర్ సిక్స్ పధకాలు బిసి డిక్లరేషన్ గురించి గ్రామాలలో సమన్వయంతో విస్తృతంగా ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించి రాబోవు ఎన్నికల్లో టిడిపి భారీమెజారిటీ సాధించడానికి శ్రేణులు సమిష్టిగా కృషిచేయాలని తెలిపి నూతనంగా టిడిపిలో చేరినవారిని డాక్టర్ ఉగ్ర అభినందించారు. టిడిపిలో చేరినవారిలో మాజీసర్పంచ్ డేగాజానక రాములు, ఈకార్యక్రమంలో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, టి.పెదఅల్లూరయ్య, యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, దాసరి మల్లికార్జున, జి.వెంకటరామరాజు, చావా సుబ్బయ్య, యం.నరసింహారాజు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తోడేటి గోపి, వి.వెంకటనారాయణ, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొట్టిపాటి సహకారంతో దర్జీలకు కుట్టు మిషన్లు పంపిణీ

అద్దంకి మేజర్ న్యూస్: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అద్దంకి టౌన్ మరియు మండల టైలర్స్ సంఘంలోని ఎనిమిది మంది పేద దర్జీలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం రాత్రి జరిగింది. ఇటీవల జరిగిన టైలర్స్



డే రోజున 8 కుట్టు మిషనులకు అవసరమైన నగదును ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సంఘం నాయకులకు అందజేశారు. ఆ నగదు తో ఎనిమిది కుట్టుమిషన్ల ను తెప్పించి సంఘంలోని ఎనిమిది మంది పేద దర్జీలకు కుట్టు మిషన్లను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం



అధ్యక్షులు గోరంట్ల అచ్చయ్య, ఉపాధ్యక్షులు షేక్ మదీనా, ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, కరిముల్లా, ముస్తఫా, ఉన్నారు.



# అబద్దాలు మానుకో బాలినేని

- నీ కర్నింగ్ మెంటాల్టీ ప్రజలందరికి తెలుసు
- షాదీ ఖానా మళ్లీ ప్రారంభోత్సవం హాస్యాస్పదం
- భవన నిర్మాణానికి నువ్వు ఒక్క రూపాయి ఇవ్వలేదు
- మా హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు మళ్లీ ప్రారంభోత్సవాలా...?
- పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం విడ్డూరం
- ఎన్ని డ్రామాలేసినా ఎన్నికల్లో వైసీపికి గుణపాఠం ఖాయం
- మీడియాతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్ని మాయ మాటలు, అబద్దాలు చెప్పినా బాలినేని మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలులో మళ్లీ షాదీ ఖానా ప్రారంభోత్సవం చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. బుధవారం ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలినేనిపై దామచర్ల ఫైర్ అయ్యారు. ఒంగోలులో షాదీ ఖానాను ప్రారంభించి, అన్నీ తామే చేసినట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అసలు షాదీఖానా మొదటి నుండి పరిశీలిస్తే 2003వ సంవత్సరంలో మా తాత దామచర్ల ఆంజనేయులు షాదీఖానాకు ఎకరా స్థలం ఇచ్చారు. 2003లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శిలాఫలకం వేశారు. 2004లో కోటి రూపాయాలు మంజూరు చేశారు. అప్పటి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఎంపి ల్యాండ్స్ నుండి రూ 75 లక్షలు మంజూరు చేశారు. తర్వాత 2014లో టిడిపి అధికారంలోకి రాగానే నా హాయంలో కోటిన్నర నిధులు మంజూరు చేసి షాదీఖానాను మొదటి అంతస్తు, ప్రహరీ గోడ పూర్తి చేయడం జరిగిందన్నారు. కాని బాలినేని మాత్రం ఇవేమి పట్టించుకోకుండా తామే అంతా చేశామని అబద్ధపు మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మైనార్టీలకు ఏం చేశావో చెప్పాలని ప్రశ్నించారు. నా ఐదేళ్ల పాలనలో ఒంగోలు నియోజకవర్గంలో ముస్లింల అభివృద్ధికి కృషి చేశాను, మసీదులను ఆధునీకరించాను. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అబద్ధపు మాటలు చెబితే నమ్ముతారని అనుకోవడం నీ భ్రమ అన్నారు. నువ్వు షాదీఖానాకు ఒక్కరూపాయి కూడా నువ్వు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఇళ్ళ పట్టాల విషయంలో కూడా యరజర్ల వద్ద తాము కోర్టు వెళ్లామని విష ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. అదే విధంగా గుండ్లకమ్మ గేటు పెట్టలేని ముఖ్యమంత్రి పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. అనేక సార్లు వెలిగొండ ప్రాజెక్టు పూర్తిపై మాట మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెట్టేందకు ఎన్ని సార్లు అబద్దాలు, డ్రామాలు వేసినా ప్రజలు వైసీపిని నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే మీ ఆటలు సాగవన్నారు. పేదల అభ్యున్నతికి, అభివృద్ధికి, ప్రాజెక్టు పూర్తికి పెద్ద పీట వేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరరావు, పటాన్ హనీఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ఎక్కుతున్న వైసీపి క్యాడర్

ఒంగోలు టిడిపిలోకి భారీ వలసలు

ప్రతీ డివిజన్‌లో వైకాపాకు గుడ్ బై

నాయకులు, కార్యకర్తలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలుకుతున్న దామచర్ల జనార్ధన్







ఒంగోలు,మేజర్‌న్యూస్: ఒంగోలు రాజకీయం రసవత్తరంగా మారింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ వైసీపీకి ఆ పార్టీ క్యాడర్ దూరం అవుతోంది. వైకాపాకు గుడ్ బై చెప్పి, సైకిల్ ఎక్కుతున్నారు. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని అన్నీ డివిజన్లలో నాయకులు, కార్యకర్తలు వైసీపిని వీడి టిడిపిలోకి చేరుతున్నారు. వారికి పార్టీ కండువా కప్పి దామచర్ల పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలుకుతు న్నారు. టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని దామచర్ల క్యాడర్‌కు సూచించారు.

**టీడిపిలోకి 100 మంది....**

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ నాయకులు మిరియాల కృష్ణ మూర్తి, తాతా రాజా, రేవురి బాలాజీ, మట్టా సుధాకర్, గుర్రం శివ ప్రసాద్‌లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వారితో పాటు సుమారుగా వారి అనుచరులు 100 మందికి పార్టీ కండువా కప్పి సాదరంగా దామచర్ల ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లిపల్లి సురేష్, కొప్పురావూరి సురేష్, పల్లపోతు వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి భాస్కర్, టీ.రవితేజ, ఆర్యవైశ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**24వ డివిజన్‌లో 150 మంది....**

నగరంలోని 24వ డివిజన్‌లోని బ్రాస్ మార్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హల్ నందు 25వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు మల్లిశెట్టి శ్రీనివాసులు, వారి సతీమణి నాగమణి, సింగరాజు అనిల్ కుమార్, మలిశెట్టి వెంకటేష్, కాకాని భార్గవ్,అన్నం అరుణ్ కుమార్‌లు టీడిపిలోకి చేరారు. వారితో పాటు సుమారుగా వారి అనుచరులు 150 మందికీ దామచర్ల పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**9వ డివిజన్‌లో 25 మంది....**

ఒంగోలు నగరంలోని 9వ డివిజన్ డివిజన్‌కు చెందిన వైసీపీ యువత వీర్ల శ్రీనివాసరావు, చెవుల శ్రీనివాసరావు, సిరిబోయిన ప్రసాద్, పులి రాజా, కోల్లా రమేష్, నిడమానూరి రాజేష్‌లు టిడిపిలోకి చేరారు. వారితో పాటు వారి మిత్రులు 25 మందికీ జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# చిరు జీవితాలకు అండగా 'డిజేఆర్ ట్రస్ట్'

పేద వ్యాపారుల జీవనోపాధికి ట్రస్ట్ చేయూత

50 మంది చిరు వ్యాపారులకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ

'డిజేఆర్ ట్రస్ట్' ద్వారా నిర్విరామ సేవలు

దామచర్ల నాగసత్యలత






ఒంగోలు, మేజర్‌న్యూస్ : చిరు జీవితాల్లో 'డిజేఆర్ ట్రస్ట్' ఆర్థిక వెలుగులు నింపుతోంది. రోజువారి పేద వ్యాపారులకు అండగా నిలుస్తూ వారి జీవనోపాధికి ఆసరాగా నిలుస్తోంది. బుధవారం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 7.50 లక్షలు విలువ చేసే 50 మంది చిరు వ్యాపారులకు ఉచితంగా తోపుడు బండ్లను పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు వారి కుటుంబ సభ్యుల చేతుల తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల నాగసత్యలత మాట్లాడుతూ డిజేఆర్ ట్రస్ట్ ద్వారా పేద వ్యాపారులకు తోపుడు బండ్లు, గొడుగులు అందజేస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎలాంటి అవసరం ఉన్నా ట్రస్ట్ వారి అవసరాలకు తీర్చడానికి ముందుంటుందని తెలిపారు. దామచర్ల కుమార్తె దామచర్ల అనిషా మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ట్రస్ట్ ద్వారా అనేక మంది పేదలు జీవనోపాధి పొందాలని పేర్కొన్నారు. దామచర్ల కుటుంబం పేదలకు సేవ చేసేందుకు ఎప్పుడు ముందుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, గోరంట్ల అనురాధ, డిజేఆర్ ట్రస్ట్ సభ్యులు నిడమానూరి పావని, షైక్ అరిఫా, బెజవాడ మురళి, కుర్రా అయ్యప్ప, మలినేని కోటేశ్వరరావు, కోటపూరి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న పోలీస్ ఎస్కార్ట్ వాహనం






త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: అనంతపురం అమరావతి ప్రధాన హైవే రహదారిలోని కేశినేనిపల్లి గ్రామ వద్ద మంగళవారం అర్ధరాత్రి దోర్నాల వైపు నుండి వస్తున్న ఆటోను మార్కాపురం వైపు వెళ్తున్న పోలీస్ ఎస్కార్ట్ వాహనం ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడ అక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే త్రిపురాంతం మండలానికి చెందిన నార్నిపాటి ఇజ్రాయిల్ (19) షేక్ మీరావలి ఆటోలో వస్తుండగా ఎదురుగా వస్తున్న పోలీస్ ఎస్కార్టు చివరి వాహనం ఢీ కొన్నది. ఈ సంఘటనలో ఇజ్రాయిల్ అక్కడికక్కడే మృతి చెందగా మీరావలి కితీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం మీరా వలిని గుంటూరు తరలించారు. పోలీసులనువివరణ కోరగా కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మహాశివరాత్రి మహోత్సవంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆలయ ముఖ ద్వారమైన స్వయంభూ గా వెలసి ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి మహాశివరాత్రి పూజ మహోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బుధవారం పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివార్లను ప్రత్యేక పూజలు నిర్వహించి మహాన్యాస పూర్వక అభిషేకాలు నిర్వహించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బుధవారం ఉదయం త్రిపురాంతకంరాక సందర్భంగా స్థానిక ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి పోలి రెడ్డి, సచివాలయాల కన్వీనర్ చల్లా ఎల్లారెడ్డి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఉభయ దేవాలయాల్లో ఆలయ ప్రధాన అర్చకులు శివాలయంలో విశ్వం నారాయణ శర్మ అమ్మవారి ఆలయంలోపాలంక ప్రసాద్ శర్మలు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అం దించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆలయ మర్యాదలతో దేవస్థానం శేష వస్త్రాలను బహూకరించారు. త్రిపురాంతకేశ్వర స్వామివార్లదేవస్థానం చరిత్ర ప్రాధాన్యతను చెవిరెడ్డికి దేవస్థానం వారు వివరించారు.

## వివోఏలకు రెండో రోజు శిక్షణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివోఏలకు శిక్షణ కార్యక్రమం బుధవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంతనూతలపాడు క్లస్టర్ సమన్వయకర్త విజయమ్మ మాట్లాడుతూ ఆహారం, పోషణ, ఆరోగ్యం, పారిశుధ్యంపై గ్రామాల్లో అవగాహన లేని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాక రక్తహీనత అంటే ఏమిటి? ఎవరికి ఎంత శాతం ఉండాలి, ఎలా గుర్తించాలి? ఎలా నివారించవచ్చు అనే దాని గురించి వివరించారు. ట్రైనర్ గా వచ్చిన ఏపిఎం కే గోపాలకృష్ణారెడ్డి, ఏపిఎం బి నరేంద్రలు మాట్లాడుతూ కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ సిస్టం, పరిశుభ్రత, పారిశుద్ధ్యం గురించి గ్రామాలలో వివో ఏలు తప్పనిసరిగా గ్రామ సంఘాలతో అవగాహన కల్పించే విధంగా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వివోఏలు, సీసీలు మూర్తి, మోహన్ రావు, స్వర్ణలత పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి వివిధ రాజకీయ పక్షాలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రంజిత్ భాషా కోరారు. కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో వివిధ రాజకీయ పక్షాలతో జిల్లా కలెక్టర్ సమావేశమై, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన కలిగించేందుకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6, ఫారం 7, ఫారం 8 లను ఈ వారంతం లోపు పరిష్కరించుటకు కృషి చేస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ ను ఇప్పటికే పూర్తి చేసామన్నారు. ఎన్నికల షెడ్యూల్ త్వరలోనే విడుదల అవుతుందని, ఆరోజు నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందన్నారు. ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో రాజకీయ పక్షాలు చేయవల్సిన పనులు, చేయకూడని పనులు గురించి వర్క్ షాప్ లో వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కాకుండా రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల లో కల్పించిన సౌకర్యాలు, దివ్యాంగుల విషయంలో తీసుకున్న ప్రత్యేక జాగ్రత్తలు గురించి వివరించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, స్ట్రాంగ్ రూములు ఏర్పాటు గురించి వివరించారు. గోడౌన్లలో భద్రపరిచిన ఇ వి యం లు పోలింగ్ స్టేషన్ల కు చేరి అక్కడ నుండి కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వరకు చేరే ప్రక్రియ ను కూలంకుషంగా వివరించారు. వాటికి జిపిఎస్ ట్రాకింగ్ తో కూడిన ఎస్కార్ట్ భద్రత ఉంటుందన్నారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్, వృద్ధులకు కల్పించిన హెూమ్ ఓటింగ్ కు ముందుగానే దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు పూర్తి పారదర్శకత తో, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేం దుకు అన్ని రాజకీయ పక్షాలు సహకా రం అందించాలన్నారు. ఈ సమావే శంలో డిఆర్వో సత్తిబాబు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి మాల్యాద్రి , టిడిపి నుండి షేక్ మహమ్మద్ గౌస్ భాషా , బిజెపి నుండి రామ కృష్ణ ,బి ఎస్ పి నుండి కోటేశ్వరరావు, సి పి ఐ(యం ) నుండి కోటేశ్వరరావు, గంగ య్య తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు 1వ తరగతిలో 25శాతం ఉచిత సీట్లు కేటాయించాలి

గిద్దలూరు,మేజర్‌న్యూస్: ఏపీ ప్రైవేట్ అన్- ఎయిడెడ్ పాఠశాలలో ఆర్ టి ఈ యాక్ట్ 2009 ప్రకారము పేద విద్యార్థులకు 2024- 25 విద్యా సంవత్సరం ఒకటవ తరగతిలో 25శాతం ఉచిత సీట్లు కేటాయించుటకు షెడ్యూల్ మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ విడుదల అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితుల పిల్లలు, దివ్యాంగులు - 5శాతం, ఎస్సీలకు - 10శాతం,ఎస్టీలకు - 4శాతం, బలహీన వర్గాలకు (బీసీ, మైనార్టీ, ఓసీ) చెందిన పిల్లలకు 6శాతం సీట్లు హెచ్‌టిటిపిఎస్://సిఎస్ఈ. ఏపీ.గవర్నమెం ట్.ఇన్ స్టూడెంట్స్ ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ: 5.03.2024 నుండి 25.03.2024 ఆర్టిఇ సెక్షన్ 12(1)సి ఒకటవ తరగతి పిల్లల అడ్మిషన్ కోసం నోటిఫికేషన్ విడుదల 2024-25 విద్యా సంవత్సరానికి నిర్బంధ విద్యా చట్టం 2009 ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 25% సీట్లు(ఐబీ /ఐసిఎస్ఈ /సీబీఎస్ఈ/స్టేట్ సిలబస్) కేటాయించుట గ్రామ సచివాలయంలో అర్హత నిర్ధారణ: 20/03/2024 టూ 22/03/2024 ఎవరికైనా సందేహాలు ఉన్నచో హెల్ప్ లైన్ నెంబర్ 14417ను సంప్రదించవచ్చును. అడ్మిషన్ అప్లై చేసేవారు గ్రామ సచివాలయానికి 1కి.మీ రేడియస్‌లో ఉన్న పాఠశాలను ఎంపిక చేసుకోవలెను. తరువాత మూడు కిలోమీటర్ల వ్యాసార్థం పరిధిలో నివసిస్తున్న దరఖాస్తుదా రులు పాఠశాలల నుండి పరిగణలోకి తీసుకోబడుతుంది. ఆర్డా ప్రిఫరెన్స్ కింది విధంగా ఉంటుంది. సద్వాంటేజెస్ గ్రూప్స్ ఆర్ఫను హెచ్ఐవి ఎఫెక్టెడ్ చిల్డ్రన్ 5శాతం, షెడ్యూల్ కులాలకు 10శాతం, షెడ్యూల్ తెగలకు 4శాతం, వీకర్ సెక్షన్స్ ,బలహీనవర్గాలు, మైనారిటీలు, అగ్రవర్ణాలు. 6శాతం టోటల్25శాతం సీట్స్ ఇన్కమ్ రురల్ 120000/బిఅర్బన్ 144000/బిఅడ్మిషన్ కొరకు కావలసిన డాక్యుమెంట్లు ఆధార్ కార్డ్ ఆఫ్ పేరెంటు మరియు విద్యార్థి, ఓటర్ ఐడెంటి కార్డు ,ఎలక్ట్రిసిటీ బిల్, డ్రైవింగ్ లైసెన్స్, కాఫీ ఆఫ్ రెంట్ అగ్రిమెంట్, బియ్యం కార్డు అడ్రస్ తాసిల్దార్ ధ్రువీకరణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సర్టిఫికెట్ మండల విద్యాశాఖధికారులు (1, 2) గిద్దలూరు వెల్ఫేర్ తెలిపారు.

## వసతి గృహంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగటం లేదు

**- ఏఎస్‌డబ్ల్యూఓ ఎన్‌వి అరుణ కుమారి**

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని గజ్జలకొండ గ్రామంలో ప్రభుత్వ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ, బాలుర వసతిగృహం నడుపబడుచున్నది. ప్రభుత్వ భవనం 36 సంవత్సరముల క్రిందట నిర్మించబడినది స్వచ్ఛభారత్ పథకం క్రింద ఒక యూనిట్, 6 టాయిలెట్స్ నిర్మించియున్నారు. నాడు-నేడు 3వ విడత క్రింద మరమ్మతులు చేయుటకు ముప్పై ఐదు లక్షల రూపాయలతో ఈఈ, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ, ఒంగోలు వారు తయారు చేసిన అంచనాలను సంచాలకులు సాంఘిక సంక్షేమ శాఖ, తాడేపల్లి, అమరావతి వారికి తగు మరమ్మత్తుల నిమిత్తం సమర్పించియున్నాము. అయితే ఇటీవల పత్రికలలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు వసతి గృహంలో కథనాలు వచ్చాయని అయితే వాస్తవంగా వసతి గృహం కాంపౌండ్ వాల్ వెనుక వైపున ప్లాస్టిక్ బాటిల్స్, మద్యం సీసాలను చింతకుంట్ల సుబ్బయ్య అను వారు స్థలములో నిల్వ చేసుకొనియున్నారు. వసతి గృహములో పాములు, విష జంతువులు ప్రవేశించ కుండా వసతి గృహ నాల్గవ తరగతి సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొనుచున్నారు. వసతి గృహ ఆవరణలో ఎటువంటి ప్లాస్టిక్ బాటిల్స్, మద్యం సీసాలువసతి గృహ ప్రహరీ కూడా ఆనుకొని గజ్జలకొండ గ్రామ ఎస్సీ పాలెం కు చెందిన చింతకుంట్ల సుబ్బయ్య అనే వ్యక్తి ఖాళీ మద్యం సీసాలు, నీళ్ల బాటిల్ పోగేసుకొని ఉండడంతో ఆ వ్యక్తిని మందలించి చెత్తాచెదారాలు తొలగించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఆ వ్యక్తి వద్ద నుండి లిఖితపూర్వకంగా బైండోవర్ రాయించుకోవడం జరిగిందన్నారు. తన జీవన ఉపాధి కోసమే ఇలా ఖాళీ సీసాలు సేకరించుకుని ఈ ప్రదేశంలో పోగేసుకోవడం జరుగుతుందని దీంట్లో సిబ్బందికి ఎటువంటి సంబంధం లేదని సుబ్బయ్య తెలపడం జరిగిందన్నారు. అదేవిధంగా వసతి గృహంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేదన్నారు. ప్రస్తుతము విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా తగు జాగ్రత్తలు వహిస్తు వసతి గృహ సంక్షేమాధికారి వసతి గృహ నిర్వహణ చేయటం జరుగుతుందని ఏఎస్‌డబ్ల్యూఓ, ఎన్.వి.అరుణకుమారి ప్రకటనలో తెలిపారు.

## సీఎం జగన్‌ని కలిసిన జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ ను ప్రారంభించి జాతికి అంకితం చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసన సభ్యులు జంకె వెంకటరెడ్డి పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సత్కరించారు.

## సీఎం జగన్‌ను కలిసిన వెన్నా హనుమారెడ్డి దంపతులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి బుధవారం ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో జాతికి అంకితం చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మో హన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి మ ర్యాద పూర్వకంగా వైకాపా రాష్ట్ర కార్య దర్శి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్, వి హెచ్ఆర్ విద్యాసంస్థల అధినేత వెన్నా హనుమారెడ్డి, వీరి సతీమణి తర్లపాడు మండలం జడ్పిటిసి వెన్నా ఇందిర కలిశారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న కావాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్న కావాలని కందుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధు సూదన్ యాదవ్ తెలిపారు. ఉలవపాడులో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి బుధ వారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కందుకూరు లోనే ఉండి కులమతాలకు పార్టీలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి ఆశీస్సుల తోటి ఇక్కడికి రావడం జరిగి ందని శాసనసభ్యులు చేసిన అభివృద్ధిని నేను కూడా నియో జకవర్గంలో కొనసాగిస్తానని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అక్కాచెల్లెమ్మలు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని ఆయన చెప్పారు. కరోనా కష్టకాలంలో ఇచ్చిన మాట కోసం అన్ని పథకాలు కొనసాగించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల.సిం గారెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సంక్షేమ పథకాలు కొనసాగించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి,శాసన సభ్యుల్లో ఎవరైనా ఉన్నారంటే అది మానుగుంట మహీధర్ రెడ్డియే నని ఆయన తెలిపారు.ముందుగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి మేళతాళాలతో బాజా భజం త్రీలతో ర్యాలీ నిర్వహించి విఘ్నేశ్వరుని స్వామి ఆలయంలో స్వామివారి ఆశీస్సులు పొంది, వైయస్ రాజశేఖర రెడ్డి, అంబే ద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నన్నం పోతురాజు, జెసిఎస్ మండల కన్వీనర్ ధన కోటి, సర్పంచ్‌లు నాగలక్ష్మి, లతా చంద్రశేఖర్, కోటు కోటి లింగం, కోటయ్య, చంద్రశేఖర్, కందుకూరు పట్టణ అధ్యక్షుడు రఫీ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యార్లగడ్డ వెంకటేశ్వరరావుకు అభినందనలు

పర్చూరు, మేజర్‌న్యూస్: సీనియర్ న్యాయవాది యార్లగడ్డ వెంకటేశ్వరరావుకు బార్ అసోసియేషన్ సభ్యులందరూ అభినందనలు తెలిపారు. సాధారణ సమావేశంలో భాగంగా స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో యార్లగడ్డ వెంకటేశ్వరరావును బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తన న్యాయవాద వృత్తిని విజయవంతంగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యార్లగడ్డ వెంకటేశ్వర రావు బార్ అసోసియేషన్‌కు రూ.40వేలు సాయం అందజేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా నరేంద్ర కుమార్, రావి శ్రీనివాసరావు, న్యాయవాదులు రావి సత్యనారాయణ, చాగంటి సుబ్బారావు, పోతిని సురేంధ్ర, రావి రమేష్‌బాబు, మేకల రవీంధ్రనాధ్‌రెడ్డి, మండవ వీరాంజనేయులు, కట్టా సాల్మన్ తదితర నాయవాదులు పాల్గొన్నారు.



## కష్టపడి చదవితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

### -డీఎస్పీ బేతపూడి ప్రసాద్

చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని డీఎస్పీ బేతపూడి ప్రసాద్ సూచించాడు. స్థానిక విజ్ఞాన భారతి హైస్కూల్లో బుధవారం ఏర్పాటు చేసిన మెగా వైజ్ఞానిక ప్రదర్శనకు డీఎస్పీ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతకు దోహదపడతాయని అన్నారు. అనంతరం పలు విద్యా సంస్థల విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్, ఆల్కహాల్ డిటెక్టర్, సెలైన్ ఇండి కేటర్, బ్లడ్ పర్సెంటేజ్, జింక్‌ఫుడ్ అవేర్నెస్, గ్యాస్ లీకేజీ అలారమ్, రైన్ సెన్సింగ్, హార్వెస్టింగ్ క్రోప్ పర్సెంటేజ్, వర్కింగ్ విత్ గూగుల్ అసిస్టెంట్, చంద్రయాన్-3 తదితర ప్రదర్శనలను తిలకించి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఒకటో పట్టణ సీఐ ఐ శేషగిరిరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, డైరెక్టర్స్ మేజర్ డాక్టర్ టి రోశయ్య, టి భూపేంధ్ర, ఎమ్ బ్రహ్మయ్య, జి సుబ్బారావు, ఫ్రిన్సిపాల్ షేక్ కరిముల్లా తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## రైజ్‌లో ముగిసిన వర్క్‌షాప్

ఒంగోలు, మేజర్‌న్యూస్: వల్లూరు సమీపములో రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్ నందు ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరము ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థులకు గత మూడు రోజులుగా వర్క్ షాప్‌ను నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. కార్యక్రమములో ప్రధానంగా ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరము చదువుచున్న విద్యార్థులకు ARDUINO అను అంశముపై




వర్కుషాప్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా.ఎస్.వి.నరేష్, (నరేష్ టెక్నాలజీ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ డైరెక్టర్, సీనియర్ ట్రైనర్), గుంటూరు నుండి విచ్చేసి గృహ ఆటోమిషన్ సిస్టంలలో ARDUINO వివిధ ఉపయోగాలైన లైటింగ్, ఉష్ణోగ్రత నియంత్రణ, స్వయంచాలక భద్రత వ్యవస్థలు, శక్తి నిర్వాహణ, సాధారణ లైన్ ఫాలోయింగ్ రోబోట్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ఆన్ అండ్ ఆఫ్, సెన్సార్‌లో అగ్నిని గుర్తించడం, గ్యాస్ లీకేజ్‌ని గుర్తించం, దూరాన్ని కొలవడం నీటి స్థాయికిని కొలవడం, తేమశాతాన్ని కొలవడం, బ్లూ టూత్ కార్ డ్రైవింగ్ లాంటి పలు అంశాలపై ప్రాక్టికల్ మూడురోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు విద్యార్థులకు యూనివర్సిటీ సిలబస్‌తో పాటు ఈలాంటి వర్కుషాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు మాట్లాడుతూ ఇలాంటి వర్కుషాప్‌లలో విద్యార్థులు పాల్గొని వారిచ్చే శిక్షణ ద్వారా ఎన్నో ముఖ్య విషయాలను నేర్చుకొని అభివృద్ధి చెందాలని తెలియచేస్తూ శిక్షణ ఇచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు ఇసి విభాగాధిపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.



# మా నాన్నను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తారు

## దివంగత సీఎం వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కృష్ణ చైతన్య

పొదిలి,మేజర్ న్యూస్ : తన తండ్రి అన్నా వెంకట రాంబాబును ప్రజలు ఆశీర్వదిస్తే మండల ప్రజలకు అండగా ఉండడంతో పాటు, అభివృద్ధి చేసి చూపిస్తారని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్న కృష్ణ చైతన్య బుధవారం స్థానిక మార్కాపురం అడ్డరోడ్డులోనీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 11,12 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో తన తండ్రిని గెలిపించాలని ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన అన్నా కృష్ణ వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాలు చేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర







కార్యదర్శులు సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్త పులి బ్రహ్మారెడ్డి, రాముల వీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబ వరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు,గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , ముక్కు శ్రీనివాసరెడ్డి, మైనార్టీ నాయకులు రోటి ఎద్దాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి కనిగిరి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులు

కనిగిరి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా భక్తుల సౌకర్యార్థం ఈ నెల 8,9 తేదీలలో కనిగిరి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బి శ్రీమన్నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కనిగిరి నుండి పామూరు,సి.ఎస్ పురం మీదగా భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానాలకు 23 ప్రత్యేక బస్సులు ,కనిగిరి నుండి పునుగోడుకు 2 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రద్దీకి అనుగణంగా మరిన్ని అదనపు బస్సులను నడుపుతామని వివరించారు. కనిగిరి నుండి పామూరు మీదగా భైరవకోనకు చార్జి 90 రూపాయలు, కనిగిరి నుండి సి.ఎస్.పురం మీదగా భైరవకోనకు చార్జి 80 రూపాయలు, పామూరు నుండి భైరవకొనకు చార్జి 60 రూపాయలు, సి.ఎస్.పురం నుండి భైరవకొనకు చార్జి 30 రూపాయలు, కోవిలంపాడు నుండి భైరవకోనకు చార్జి 40 రూపాయలు, కనిగిరి నుండి పునుగోడుకు ఛార్జి 20 రూపాయలుగా ఉంటాయని తెలిపారు. ప్రజలు, భక్తులు ఈ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ కోరారు.



## వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన సత్య

కొండపి, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ కొండపిలో నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు. బుధవారం పట్టణంలోని మద్దులూరు రోడ్డు లోని పెంచల్ రెడ్డి కాంప్లెక్స్‌లో మామిళ్ళపల్లి రాంబాబుకు చెందిన నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు. కాసేపు దుకాణంలో పార్టీ నాయకులతో కలిసి కొనుగోలు కార్యక్రమంలో సందడి చేశారు. అనంతరం పక్కనే గల హెూమ్ టీ దుకాణంలో నాయకులతో కలిసి టీ తాగారు. రాబోయే ఎన్నికలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొరైపాటి రామయ్య, తెదేపా రాష్ట్ర మహిళా ఆర్గనైసింగ్ సెక్రటరీ రాయపాటి సీతమ్మ, ఒంగోలు పార్ల మెంట్ యువత కార్యదర్శి దేపూరి మస్తాన్, నాయ కులు సోమయ్య, సుబ్బా రామయ్య, నారాయణ స్వామి, నర్సారెడ్డి, కృష్ణరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.





## అన్నదాతలపై నిర్బంధాలు, దాడులు, హత్యలా...?

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశానికే అందం పెట్టే అన్నదాతలపై నిర్బంధాలు, దాడులు, హత్యాకాండలు సాగిస్తూ, దేశ సంపదలు అది కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ, వారికి రాయితీ లిస్తూ రెడ్ కార్పెట్లు వేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో ఇంటికి పంపాలని పిలుపునిస్తూ ఈనెల 14వ తేదీన కిసాన్ సంయుక్త మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మహా పంచాయితీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని కామ్రేడ్ మాదాల నారాయణస్వామి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిత్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతాంగ ఉద్యమంలో చీలికలు తెచ్చి, రైతాంగ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అనేక కుట్రలు చేశారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చాలోని పంజాబ్ కి చెందిన అతికొద్ది రైతాంగ సంఘాలను చర్చల పేరుతో పిలిచి అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు నమ్మబలికి, చివరకు పంటల మద్దతు ధరకు చట్టబద్ధత చేయటం లేదని తెలిపారు అన్నారు. ప్రభుత్వ మోసాన్ని గుర్తించిన రైతు సంఘాలు చివరకు సంయుక్త కిసాన్ మోర్చాతో కలిసి ఈనెల 14న నిర్వహించే మహా పంచాయితీలో పాల్గొనేందుకు ముందుకు రావడం ఆహ్వానించడం అన్నారు. మోడీ ప్రభుత్వం కేవలం కార్పొరేట్ శక్తుల కోసం రైతా గాని నిలువున మోసం చేయాలని చూస్తుందన్నారు. కేవలం ఎన్నికలలో లబ్ధి పొందేందుకే మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, డాక్టర్ స్వామినాథన్‌లకు భారత రత్నాలు ఇచ్చారని గుర్తు చేశారు. రైతాంగా ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 14న ఢిల్లీలో జరుగుతున్న మహా పంచాయితీ కార్యక్రమంలో భాగంగా 10,11,12 తేదీలలో గ్రామీణ ప్రాంతంలో జరిగే ప్రచార కార్యక్రమాలలో జయప్రదం చేయాలని, అలాగే 14వ తేదీన ఢిల్లీ మహా పంచాయతీ కార్యక్రమానికి సంఘీభావంగా మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పివిఆర్ చౌదరి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వి.బాలకోటయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, పీఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు పద్మ, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నాగరాజు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, ఉప్పుటూరి ప్రకాశ రావు, విద్యార్థి జేఏసీ నాయకులు జగదీష్, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎంగా జగన్ కావాలి

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అన్నా







పొదిలి ,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు కావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని బ్యాంక్ కాలనీ, బీసీ కాలనీ, ఎస్ పి ఆర్ విధి , మండలంలోని ఉన్న గురువాయపాలెం గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్ తోనే సాధ్యమని అన్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్ ముఖ్యమంత్రి చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తనను మనలో ప్రజలు ఆదరిస్తే ప్రజాసేవకుడిగా ప్రజల్లో ఉండి సేవ చేసుకుంటారని పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే అన్నా రాంబాబును వైకాపా నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తొలుత తనకి విశ్వనాధపురం లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ మస్తాన్ వలి ,వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబు రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్త పులి బ్రహ్మారెడ్డి, రాముల వీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, తిరుపతి రెడ్డి, కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు,ఉడుముల పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉ డుముల గురువారెడ్డి, కొనకనమెట్ల మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్ , జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,సర్పంచులు అంబ వరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపిటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు,గుంటూరి పిచ్చిరెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, దోర్నాల వరలక్ష్మి , ముక్కు శ్రీనివాసరెడ్డి, మైనార్టీ నాయకులు రోటి ఎద్దాని, మండలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్, ముక్కు శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోరాడితేనే సమస్యలకు పరిష్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయు)జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు అన్నారు. మునిసిపల్ కార్మికులు 16రోజులు సమ్మెచేసి పలు డిమాండ్లను ప్రభుత్వం నుంచి జిఓల రూపంలో సాధించుకున్న సందర్భంగా ఆయన కార్మికులకు అభినందనలు తెలిపారు. బుధవారం చీమకుర్తి పంగులూరి కృష్ణయ్య భవన్లో యూనియన్ అధ్యక్షులు పాలేటి ఏడుకొండలు అధ్యక్షతన పట్టణ జనరల్ బాడీ సమావేశం జరిగినది.




శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెఫలితంగానే కనీస వేతనం 21వేలు, సంక్రాంతి అలవెన్స్ 1000, చనిపోయిన కుటుంబాలకు ఉపాధి, మట్టిఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్ 75వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించినది అన్నారు. సీఐటీయు జిల్లా నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండి స్థానిక సమస్యలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. సీఐటీయు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సీఐటీయు రాజీలేని పోరాటం చేస్తున్నది అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ పట్టణ కార్యదర్శి పాటిబండ్ల పద్మ,పట్టణ నాయకులు ఇట్టా నాగయ్య, రంపతోటి కోటేశ్వరరావు, తప్పెట నర్సయ్య, కొమరగిరి గోవిందు, పులిపాటి చెన్నమ్మ, రాచపూడి కోటేశ్వరి, బత్తుల సురేఖ, బత్తుల ఏడుకొండలు, పిన్నిక విజయ, దాసరి వెంకటేశ్వర్లు, దుడ్డు యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన వైసీపీ ఇంచార్జి దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లాలో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా కనిగిరి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ సీఎం జగన్మోహన్ రెడ్డికి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. జిల్లా నేతలను పలకరిస్తూ, కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాలనారాయణ యాదవ్‌ని ఆత్మీయంగా పలకరించి అక్కడ ఉన్న వైసీపి నేతలకు పరిచయం చేశారు.



## సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన గుంటక

మార్కాపురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు బుధవారం కొత్తూరుకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద మార్కాపురం మాజీ ఎఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి జిల్లాలో నాలుగు సార్లు ఏఎంసి ఛైర్మన్‌గా పని చేశారని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ గెలుపుకు విశేష కృషి చేశారని తెలిపారు. దీంతో సిఎం జగన్ ఏం సుబ్బన్న అంటూ ఆయనను ఆప్యాయంగా పలుకరించి ఆరోగ్యం బాగుందా అంటూ కుశల ప్రశ్నలు వేశారు.



## శీనన్న... బాగున్నావా

### సానికొమ్మును ఆత్మీయంగా పలకరించిన సీఎం జగన్

పొదిలి ,మేజర్ న్యూస్ : శీనన్న బాగున్నావా.. ఆరోగ్యం ఎలా ఉంది.. కుటుంబ సభ్యులు ఎలా ఉన్నారు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దివంగత దర్శి మాజీ శాసనసభ్యులు సాని కొమ్ము పిచ్చి రెడ్డి తనయుడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. బుధవారం పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించారు.



## సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి నేడు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో జాతికి అంకితం చేసేందుకు విచ్చేసిన మన ప్రియతమ నేత, అపర భగీరదుడు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



## పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో వేసవిలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపడుతున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 3వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్య వచ్చే ప్రాంతాలను ముందుస్తు గుర్తించి, నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. 3వ వార్డులో డీప్ బోర్ ద్వారానీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ రమణారెడ్డి, నాయకులు పెన్నా ఏడుకొండలు, బాలకృష్ణ, రసూల్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 2వ దశ పొగాకు వేలం ప్రారంభం

టంగుటూరు, మేజర్‌న్యూస్: బుధవారం 2వ దశ కింద టంగుటూరు ప్లాట్‌ఫారమ్‌లో 2024 ఏపి సీజన్ కోసం పొగాకు వేలాన్ని ప్రారంభించాము. దీని కోసం గుంటూరులోని పొగాకు బోర్డు నుండి కృష్ణశ్రీ (ప్రొడక్షన్ మేనేజర్), కె.వి.రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని మా వేదిక వద్ద 2024 వేలంపాటలను ప్రారంభించారు. ప్రస్తుత పంట సీజన్‌లో సాగు ఖర్చు పెరిగినందున ప్రతి గ్రేడ్‌కు ఉత్తమ ధరలు ఇవ్వాలని అభ్యర్థించారు. సాగుదారులు సాఫ్ట్/హీట్/ఎన్‌టిఆర్‌యం/గ్రేడ్ మిక్స్ లేకుండా బేల్స్‌ను అందించాలని, మార్కెట్ రన్ ప్రకారం, ప్రస్తుత పంట సీజన్‌లో వేలం సజావుగా సాగేందుకు పొగాకు బోర్డుకు సహకారం అందించాలని సూచించారు. చింతలపాలెం, దావగుడూర్ గ్రామలో/క్లస్టర్ నుండి 18 బేళ్లతో వేలం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణశ్రీ (ప్రొడక్షన్ మేనేజర్), కె.వి.రామాంజనేయులు, అట్లూరి శ్రీనివాసరావు (వేలం నిర్వహణ అధికారి), జి.సిద్ధ రాజు (సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్), పోతుల నరసింహారావు (టంగుటూరు ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు), క్షేత్ర అధికారి సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## దేవస్థాన నూతన అధ్యక్షులు ఆంజనేయులకు ఘన సత్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మెయిన్ రోడ్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన పుత్తూరి ఆంజనేయులను బుధవారం కమిటీ సభ్యులు, శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవస్థాన అధ్యక్షులు పుత్తూరి ఆంజనేయులు మాట్లాడుతూ గుడికి వచ్చే భక్తులకు త్రాగునీటి వసతి మరియు గుడికి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానని కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి పద్మశాలి సంఘం అధ్యక్షులు చింతక్రింది అశోక్ కుమార్, ప్రకాశం జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి జట్ల మురళీధర్, యువజన సంఘం అధ్యక్షులు కడవా రామకృష్ణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ వద్ది శంకర్ రావు, మార్కండేయ యువజన సంఘం సలహాదారు అక్కల పాపారావు, జిల్లా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అధ్యక్షులు దొంతు సోమయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండా చిన్న వెంకటేశ్వర్లు, సోమ వేణు, దేవస్థాన పూజారి శ్రీధర్ శర్మ, వద్ది నరహరి, గిరిజన నాయకులు పేరం శ్రీనివాసరావు, పోకూరి నటరాజా, పర్వతం శీను, వద్ది శ్రీను, శీలం రామారావు, కమిటీ సభ్యులు పల్లెల వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నా కృష్ణ చైతన్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రం

పొదిలి,మేజర్ న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని 11 ,12 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్న కృష్ణ చైతన్యను బుధవారం రాష్ట్ర రెడ్డి జేసి డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తన తండ్రి అన్న రాంబాబు గెలుపుకు విచ్చేయాలని యర్రం వెంకటరెడ్డిని కృష్ణ చైతన్య కోరారు.



# సౌర శక్తితో విద్యుత్ బిల్లు ఆదా

- 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం వివరాలు తెలిపిన విద్యుత్ ఈ ఈ



అద్దంకి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా సౌర శక్తిని వినియోగించుకుని విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చని విద్యుత్ శాఖ ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. ఇప్పటికే అద్దంకి డివిజన్ పరిధిలో 3382 మంది సౌర శక్తి వినియోగదారులు ఉన్నారని తెలిపారు. అందులో 3319 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, 63 మంది చిన్న పెద్ద పరిశ్రమలతో పాటు గృహ వినియోగదారులు ఉన్నారని తెలిపారు.

**కోటి ఇళ్లకు 75 వేల కోట్ల వ్యయం...**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు 75 వేల కోట్ల ఖర్చు చేస్తున్నట్లు ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. ఈ పథకం పొందాలనుకునేవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పథకాన్ని పొందేందుకు అయ్యే మొత్తం ఖర్చును ముందుగా చెల్లించవలసి ఉంటుందని, తదుపరి ప్రభుత్వ రాయితీని లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఉదాహరణకు ఒక కిలోవాట్ అనగా నెలకు 100 యూనిట్లు వినియోగించుకునే లబ్ధిదారుడు 55 వేల రూపాయలను చెల్లించవలసి ఉంటుందని అనంతరం ప్రభుత్వం నుంచి రాయితీగా 30 వేల రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో జమ అవుతాయన్నారు. అదేవిధంగా 200 యూనిట్లు వినియోగదారులకు లక్ష రూపాయలు చెల్లించినట్లయితే తిరిగి 60 వేల రూపాయలు రాయితీ లబ్ధిదారుని ఖాతాకు జమవుతాయని 300 యూనిట్ల వినియోగదారునికి 1.40లక్షలు చెల్లించినట్లయితే తదుపరి 78 వేల రూపాయల రాయితీ తిరిగి లబ్ధిదారుని ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. అనగా ప్రభుత్వ రాయితీ పోను 100 యూనిట్ల వినియోగదారానికి 25 వేల రూపాయలు, 200 యూనిట్ల వినియోగదారునికి 40,000 వేల రూపాయలు, 300 యూనిట్ల వినియోగదారునికి 62,000 ఖర్చు అవుతుందన్నారు. గరిష్టంగా 300 యూనిట్ల లోపు వాడుకునే వినియోగదారులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో దరఖాస్తుదారుని విద్యుత్ బిల్లు తీసుకురావలసి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఆర్ సి సి స్లాబ్ ఇంటిని కలిగి ఉండాలని, సెల్ ఫోన్ ఉండాలని, ఇంటి పై కప్పు సాధారణంగా ఎనిమిది నుంచి పది చదరపు మీటర్ల నీడలేని ప్రాంతం అయి ఉండాలన్నారు. విద్యుత్ వినియోగానికి మించి ఉత్పత్తి అయినట్లయితే అటువంటి విద్యుత్తును శాఖ అధికారులే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆ విధంగా కొనుగోలు చేసిన విద్యుత్ ఒక్క యూనిట్కు 4.17 పైసలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పథకం ద్వారా సౌర శక్తిని వినియోగించుకుని విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవాలని ఈ ఈ మస్తాన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ సత్యనారాయణ, ఏ ఈ బాల కోటేశ్వరరావు, జే ఏ ఓ రమేష్ ఉన్నారు.

# బీసీల పక్షపాతి తెలుగుదేశం పార్టీ

- ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు న్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. జయహో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీ ప్రజానీకంలో కోటి ఆశలు నింపడం పట్ల బీసి నేతలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అమరావతి గ్రౌండ్లో చంద్రబాబు ఫేస్ మాస్కులు పట్టుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేయడంతోపాటు పెన్షన్ను నెలకు రూ.4 వేలకు పెంచుతుందని చెప్పారు. జగన్ పాలనలో 300 మందికి పైగా బీసీలను క్రూరంగా హత్యకు గురయ్యారని బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుండి రక్షణ కోసం 'ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకొస్తామని తెలిపారు. సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కులు కాపాడుతామని పేర్కొన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ను వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి, 16,800 పదవులు దూరం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్దరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి తోడేటి అల్లూరయ్య ,చింతలపూడి తిరుపాలు, బ్రహ్మం గౌడ్, బారా ఇమామ్, పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, వివిఆర్ మనోహరరావు, బుల్లా బాలబాబు, రిజ్వాన్, అహ్మద్, జి.ఖాదర్, అరుణ, తులసి, వాజిదా, పార్వతి, దొరసాని, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి గడ్డపై వైయస్సార్ జెండా ఎగురవేద్దాం

## రేణింగవరం వద్ద మండల వైసీపీ కార్యాలయం ప్రారంభం

పంగులూరు, మేజర్ న్యూస్: కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసే రానున్న ఎన్నికలలో అద్దంకి గడ్డపై వైయస్సార్ జెండా ఎగురవేద్దామని అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త పానం చిన్న హనిమిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేణింగవరం గ్రామంలో జాతీయ రహదారి వెంబడి నూతన మండల వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయమును బుధవారం హానిమిరెడ్డి ప్రారంభించారు. ముందుగా రేణంగి వరం గ్రామంలోని ఫ్లైఓవర్ నుండి జాగర్లమూడి వారి పాలెం మీదగా ముప్పవరం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ బైక్ నడిపి పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఏఎంసీ మాజీ చైర్మన్ పులికం కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మారం వెంకారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి 175 కి 170 సీట్లు సాధిస్తుందని ఈనెల 10న కోరిశపాడు మండలంలో జరగబోవు సిద్ధం సభ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఈ సభకు నియోజకవర్గ నలు మూలల నుండి ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంచార్జి హనిమిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ఇన్చార్జిల మాదిరిగా అబద్ధాలు చెప్పే వాడిని కాదని ఏదైనా చెబితే కచ్చితంగా చేస్తానని చేసేదే చెబుతానని అన్నారు గత నాయకులు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశాడని ఇప్పుడు ఆ నాయకులకు తగిన శాస్తి జరిగిందన్నారు, గ్రామాల్లో ఏ చిన్న చిన్న సమస్యలు ఉంటే నాయకులు కార్యకర్తలు సర్దుకుపోయి సమన్వయంతో పనిచేసి నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరేయడానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు ఏఎంసీ చైర్మన్ జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ జంపాన్ రవి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లపు రాము ,రాష్ట్ర బట్రాజుల సంఘ డైరెక్టర్ చక్రవాకం జ్యోతి సింగరకొండ మాజీ చైర్మన్ కోటా శ్రీనివాసరావు చల్లా శ్రీధర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ రాజ్ కుమార్, పి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ ఎలమందరావు, గాదె బ్రహ్మారెడ్డి, అజిల్ కుమార్, రైతు సంఘం నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.







# మహాశివరాత్రికి ఆర్టీసి ప్రత్యేక బస్సులు ఏర్పాటు

సీ.ఎస్.పురం, మేజర్న్యూస్: మహాశివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం నుండి శనివారం వరకు కనిగిరి ఆర్టీసిడిపో నుండి ప్రత్యేకబస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రసిద్ధిగాంచిన దేవస్థానాలైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం అదేవిధంగా భైరవకోనకు కనిగిరిడిపోకు చెందిన 23 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు భక్తులు ప్రజలు ఆర్టీసి వారికి సహకరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

# ఉత్తమ విద్యాబోధనతో మెరుగైన ఫలితాలు

- డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వర్

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన చేసినపుడు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డిప్యూటీ డిఇఓ ఎ.చంద్రమౌళీశ్వర్ అన్నారు బుధవారం మండలంలోని డిజిపేట, అంబవరం ఉన్నత పాఠశాలలు ఏకొత్తపల్లి ప్రాధమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా రానున్న పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పూర్తిస్థాయిలో సమాయత్తం చేయాలని అదేవిధంగా విద్యారంగంలో డిజిటల్ విప్లవం అమలవుతున్నందున విద్యార్థులకు సాంకేతికవిద్యపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవతరగతి పరీక్షలకు అవసరమైన సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చినట్లు పరీక్షలకు సంబంధించి అన్నివసతులు కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా అంబవరం కొత్తపల్లి పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి ఆంగ్లం గణితం డిజిటల్ విద్యలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయురాలు సల్మాసుల్తానాను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వర్ వెంట ఎంఇఓ ఆర్.కొండారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

# సీఎం జగన్ను కలిసిన మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల



మార్కాపురం, మేజర్న్యూస్: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి నేడు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో జాతికి అంకితం చేసేందుకు విచ్చేసిన అపర భగీరదుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ కలిశారు.

# సీఎం జగన్ను కలిసిన రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు



కనిగిరి, మేజర్న్యూస్: జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు టన్నల్స్ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనిగిరి రాజకీయ పరిస్థితులపై ముచ్చటించారు.

# అన్నదాన ప్రాంగణాన్ని పరిశీలించిన తాటిపర్తి చంద్రశేఖర్

పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: పట్టణంలోని శ్రీశైలం రోడ్డు నందు ఇస్కాన్ సమస్త ఆధ్వర్యంలో నిర్వహించు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లను ఎర్రగొండపాలెం వైసీపీ ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. సంస్థ నిర్వాహకుడు నిమ్మయ దాస్ ఆహ్వానం మేరకు ఆయన ఆ టెంపుల్ ప్రాంగణానికి వెళ్లి అక్కడ జరుగు కార్యక్రమాల వివరాలు గురించి తెలుసు కోవడం జరిగింది. సంఘం తరపు నుండి ఇంచార్జ్ చంద్రశేఖర్ను సన్మానించి శివుని ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గంటా గురువారెడ్డి గంటా వెంకటరమణ రెడ్డి , వెన్న వెంకటేశ్వర రెడ్డి, ఆమిరెడ్డి రామిరెడ్డి, రావిక్రింది రామారావు, ఉప సర్పంచ్ దూరేకుల రసూల్, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సమయం లేదు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి

### కార్యకర్తలకు నరేంద్రవర్మ పిలుపు

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన ఉమ్మడి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ కష్టపడి ప్రతి ఒక్కరూ పనిచేయండి అప్పుడే విజయం మన సొంతం అవుతుందని అన్నారు. మనకు సమయం 40రోజులు మాత్రమే ఉన్నదని జరగబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.మొన్నటి దాక అపోహలు పడ్డారు. ఇక అపోహలు వద్దు పని చేయండి. ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. సూపర్ సిక్స్ పథకాల క్యాలెండరును ప్రతి ఇంటింటికి తీసుకువెళ్లి, పథకాలు వివరించాలన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పథకాలను ఇప్పుడు వున్న వైసిపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసే విధానం గురించి వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జ్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### 484 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



ఒంగోలు,మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిఅన్న క్యాంటీన్‌లో నేడు 484 వ రోజు దాదాపు 330 మంది పేదలకు అన్న వితరణ చేశారు.






# సిఎం జగన్‌ను ఓడించండి

వైసీపి పాలనలో గ్రామ పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం

మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే గ్రామాలాభివృద్ధి అంధకారం

ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని ధర్నా, వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపి పాలనలో గ్రామ పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని, మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే గ్రామాలాభివృద్ధి అంధకారంగా మారుతాయని, అందుచేత సిఎం జగన్‌ను ఓడించాలని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ పిలుపు నిచ్చారు. సర్పంచ్ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా, రాష్ట్ర నాయకులతో కలిసి బుధవారం ప్రకాశం భవనం వద్ద ధర్నా కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచు లు ఎదుర్కొంటున్న సమస్యలపై 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 2 నెలల్లో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని, వైయస్సార్సీపి పార్టీని ఓడించడానికి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి మా నిధులు, అధికారాలను, విధులను దొంగిలించేశారన్నారు. అవి తిరిగి ఇవ్వమని రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పార్టీల వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం చివరకు అధికార పార్టీ వైఎస్‌ఆర్సీపితో సహా మొదలగు పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపిటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసి లు, కౌన్సిలర్స్, కార్పోరేటర్స్ గత మూడు సంవత్స రాలుగా అనేక ఉద్యమాలు, ఆందోళనలు, పోరాటాలు చేసిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. 12,918 గ్రామాలలోని రూ.3కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. మేము స్థానిక ప్రజాప్రతినిధులం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయి, అసమర్థులుగా, చేతకాని వాళ్ళలా మా గ్రామాల ప్రజల చేత తీవ్ర నిందలు పడ్డామన్నారు. అందుకే మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పల్లెలు శిథిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని, స్థానిక ప్రజా ప్రతినిధులు అన్యాయమైపోతారని, అందుకే జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి, గ్రామీణ ప్రజలకు తగిన న్యాయం చేయడానికి, మనల్ని మనం కాపాడుకోవడానికి ఈ కఠిన నిర్ణయం ఈరోజున తీసుకోవడం జరిగిందన్నారు. రెండు నెలల్లో జరగబోయే ఏపీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని, అధికార వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని ఓడించడానికి రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన ముఖ్యంగా అధికార పార్టీ అయిన వైయస్సార్సీపి పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపిటీసీలు, ఎంపీపీలు, జడ్పిటీసీలు, కౌన్సిలర్స్, కార్పోరేటర్స్ తీవ్రంగా కృషి చేయాలన్నారు. మన గ్రామాల, పట్టణ ప్రజలకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని సాక్షాధారా లతో సహా వివరించి చెప్పి జగన్‌కి వ్యతిరేకంగా మన ప్రజలతో ఓటు వేయించి ఓడించాలని 'జగన్ ఓడితేనే - మన మనుగడ' అనే నినాదంతో అన్ని పార్టీల సర్పంచులు, ఎంపిటీసీలు, ఎంపీపీలు, జడ్పిటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఈ రెండు నెలలు చిత్తశుద్ధితో పట్టుదలగా తమ తమ గ్రామాలలో పట్టణాలలో పనిచేయాలని రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, గౌరవ సలహాదారులు వీరభద్ర ఆచారి, ఉపాధ్యక్షులు రావెళ్ల సుధాకర్, సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి చింతా కిరణ్ యాదవ్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో జనార్ధన్







ఒంగోలు, మేజర్‌న్యూస్:జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం బుధవారం ఒంగోలు నగరంలోని 13వ డివిజన్‌లోని కబాడీ పాలెం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్య లను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.ఈ కార్యక్ర మంలో కొఠారి నాగేశ్వరావు,షైక్ కపిల్ బాషా, బండారు మదన్,టీవీ శ్రీరాం మూర్తి,రాచగుండ్ల వెంకట్రావు,గుర్రాల రాజవిమల్, ఎద్దు శశికాంత్ భూషణ్,13వ డివిజన్ అల్లాడి రమేష్ బాబు,పిల్లి ప్రభాకర్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీని వాసులురెడ్డి నేడు ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10గంటలకు ఒంగోలులో రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. 11.30కి ఒంగోలు దక్షిణ బైపాస్ వద్ద ఉన్న పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగు జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30కి మాగుంట కార్యాలయం లో కార్యకర్తలు అందుబాటులో ఉంటారు. సాయంత్రం స్థానిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. 8వ తేదీ 8 గంటలకు ఒంగోలు సంతపేటలోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరం వద్ద ఉన్న శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొంటారు.

8.30కి ఒంగోలులో కొండ మీద శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. 9.30కి పొదిలిలో శ్రీశ్రీశ్రీ పార్వతీదేవి సమేత నిర్మ మహేశ్వరస్వామి వారి దేవాలయంలో జరుగు మహ శివరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 10.30కి కనిగిరి నందనమారెళ్ల గ్రామంలో శ్రీ బాలార్క కోటేశ్వరి సహిత బాల కోటేశ్వరస్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 12 గంటలకు సిఎస్‌పురం మండలం భైరవకోనలోని శ్రీ భైరవమేశ్వరస్వామి వారి దేవాలయంలో జరుగు మహ శివరాత్రి పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2.30కి సిఎస్‌పురం మండలం మిట్టపాలెంలోని శ్రీ నారా యణస్వామి దేవాలయంలో జరుగు మహాశివరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## వైభవంగా గరుడవాహనంపై శ్రీమహావిష్ణువు ఊరేగింపు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన గరుడవాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామి వార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం అలంకరించిన గరుడ వాహనంపై స్వామివార్లను ప్రతిష్టించి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాద శర్మ ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ ఇఓ గిరిరాజు నరసింహబాబు ఉభయదాతలు వేమవరపు నరసింహులు వెంకటరత్నమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణతో గ్రామోత్సవం నిర్వహిం చారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె.చినఆదినారాయణ, ఇఓ జి.నరసింహబాబు, ఉభయదాతలు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రం ప్రారంభం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని బుధవారం పొగాకు బోర్డు ఛైర్మన్ సివిటి యశ్వంత్ ప్రారంభించారు. అత్యధిక ధర రూ.232లు కాగా, అత్యల్ప ధర రూ.230లు పలికింది. వేలం కేంద్రానికి 18 పొగాకు బెళ్లు వచ్చినట్లు వేలం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.లక్ష్మణరావు, బోర్డు మెంబర్లు పొ ద వరప్రసాదరావు,మారేడ్డి సుబ్బారెడ్డి, ఐటీసీ లీఫ్ మేనేజర్ శివకుమార్, డి.వెంకటేశ్వరరావు, రైతు నాయకులు అబ్బూరి శేషగిరిరావు, రావి ఉమామహేశ్వరరావు, వరహాల చౌదరి, శ్రీరామమూర్తి, సుధాకర్, కాటా అంజిరెడ్డి, గంగిరెడ్డి, రాఘవరెడ్డి, రామ సుబ్బారెడ్డి, కోనూరు ఆంజనేయులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 5వ సెమిస్టర్ ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిసెంబర్ నెలలో జరిగిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో శ్రీ హర్షిని డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. బిఎస్సీ(యంయస్‌సియస్) విభాగంలో మేఘన 783 /800, మార్కులతో ప్రథమ స్థానం, ఆదిన్ 781 /800 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, యాదాల



నికిత 773 /800 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ (యంపిసియస్) విభాగంలో రాజకుమారి 770/800 మార్కులతో మొదటి స్థానాన్ని, నందిని 768/800 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, లక్ష్మీ ప్రియ767/800 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ ( బయోటెక్నాలజీ) భాగంలో తిమ్మిరాజు లావణ్య 825/900 మార్కులతో మొదటి స్థానాన్ని, శ్రావణి 807/900 మార్పులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. బిబిఎ విభాగంలో రాజశేఖర్ 502/600 మార్పులతో మొదటి స్థానాన్ని, పద్మిని 492/600 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, భార్గవి 489/600 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ (టియండబ్ల్యు) విభాగంలో ఎర్రం రెడ్డి లక్ష్మీ చైతన్య 780/900 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. బిఎస్సీ(యంసిసియస్) విభాగంలో అంకిత శిరీష 755/850 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. బిజెడ్‌సి విభాగంలో పుచ్చులపల్లి ప్రసన్న 840/900 మార్కులతో మొదటి స్థానాన్ని, గోసు వెంకమ్మ 836/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, పిన్ని దివ్య 835/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ(యంపిసి) విభాగంలో చీమకుర్తి వెంకట శిరీష 721/800 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. బిఎస్సీ ( ఆక్వా కల్చర్) విభాగంలో వాయిల ధనలక్ష్మి 790/900 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. బిఎస్సీ( అగ్రికల్చర్) విభాగంలో నిషితా రెడ్డి 862/900 మార్కులతో మొదటి స్థానాన్ని, శృతి 846/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, గంగవరపు మానస 835/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, పీజీ ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, గిరీష్, వైస్ ప్రిన్సిపల్ వివెల్, కళాశాల ఎటి ర్యాంకర్స్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఆంజనేయులు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## హెూంగార్డ్స్ స్థానికతపై సీఎంతో చర్చించిన కేపీ నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండు టన్నెళ్లను పూర్తి చేసి ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో ప్రారంభానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి మార్కాపురం ఎమ్మెల్యే మరియు గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన యువత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హెూంగార్డ్స్‌గా సెలెక్ట్ అయ్యి 2014 తెలంగాణ విభజన తర్వాత చాలా మంది తెలంగాణలోనే ఉండిపోవాల్సి వచ్చింది. అన్ని ప్రభుత్వశాఖ లో ఉద్యోగస్థులను వారి స్థానికత ఆధారంగా మార్చారు, కాని కొంతమంది హెూంగార్డ్స్ ని మార్చలేదు.చాలా వరకు మా



కుటుంబాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయ్, మేము తెలంగాణ రాష్ట్రంలో వివిధ చోట్ల పనిచేస్తున్నారు. దీని వల్లన హెూంగార్డ్స్ ఆర్థికంగా, మానసికంగాసమస్యలు పడుతున్నారు వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులనుచూసుకోలేకపోతున్నాము అని గిద్దలూరు నియోజకవర్గనికి చెందిన కొంతమంది హెూంగార్డ్స్ కేపీ నాగార్జునరెడ్డి దృష్టికి తీసుకురాగా, నాగార్జున రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో నేడు చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే స్థానికత ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌కి వస్తారని హామీ ఇచ్చారు.

# జిల్లాలోని పోలింగ్ స్టేషన్ల క్రమబద్దీకరణ పూర్తి

- జిల్లాలో 12 పోలింగ్ స్టేషన్లు మార్పు
- జిల్లాలో 62 పోలింగ్ స్టేషన్లు పేర్లు, రూములు మార్పు
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: బుధవారం జిల్లాకు సంబందించిన రివ్వు మీటింగ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల సమక్షంలో జరిగింది. జిల్లా కలెక్టర్‌దినేష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా లో మొత్తం 12 పోలింగ్ స్టేషన్లు మార్చడం జరిగింది, అందులో ఒంగోలు నియోజకవర్గంలో 1 పోలింగ్ స్టేషన్ మార్కాపురం 2 పోలింగ్ స్టేషన్లు, గిద్దలూరు 6 పోలింగ్ స్టేషన్లు, సంతనుతలపాడు 1 పోలింగ్ స్టేషన్, కనిగిరి 1 పోలింగ్ స్టేషన్, యర్రగొండ పాలెం 1 పోలింగ్ స్టేషన్, మొత్తం జిల్లా వ్యాప్తంగా 12 పోలింగ్ స్టేషన్లో మార్పుచేయ్యటం జరిగిందని తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లు కు సంబంధించిన క్రమంబద్ధికరణపూర్తి చెయ్యటం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు ఫారం 6 ద్వారాఓటు నమోదు చేసుకున్న వారికీ , ఫారం ఫారం 8 పెండింగ్ దరఖాస్తులు పూర్తి అయ్యాయని తెలిపారు, ఫారం 6 ద్వారా, ఫారం 8 షిఫ్టింగ్ పెట్టుకున్న వారికీ జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటరు కార్డులు వచ్చాయని వాటిని పోస్టాఫీస్ ద్వారా రిజిస్టార్ పోస్టులో నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లకు జిల్లా సంబందించిన ఓటరు కార్డులు పంపించడం జరిగిందని తెలిపారు. త్వరలో రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గల్లో ఎన్నికల కోడ్ ప్రకటించిన తరువాత ఫారం 12డి, దరఖాస్తులు నమోదు చేసుకోవాలని తెలిపారు. 80 సంవత్సరాలు దాటిన వారు, వికలాంగుల కొరకు వారి ఇంటి వద్దనే ఓటు వేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది కనుక ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత ఓటర్లు 12 డి అప్లై చేసుకోవాలని కోరారు. జిల్లా సంబందించిన అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. సమస్యత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పరిశీలన ,చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమం లోమార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో రామిశెట్టి శ్రీలత, ఒంగోలు ఆర్‌డిఓ విశేశ్వరరావు, కనిగిరి ఆర్డీఓ జాన్ జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ రసూల్, బీజేపీ, గుర్రం సత్యం, బసినేపల్లి రాజశేఖర్, టీడీపీ కాలీషా బేగ్, సిపిఎం రఘురామ్, ఎఇఆర్‌ఓలు జిల్లా తాసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కరణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం దేశాయిపేట గ్రామ పంచాయితీ పరిధిలో మంగళవారం చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిచే జరిగిన అభివృద్ధి పనులలో భాగంగా దేశాయి పేట లో 40 లక్షలరూపాయలతో నూతనంగా నిర్మించిన దేశాయిపేట-1 సచివాలయం,17 లక్షల 50 వేల రూపాయలతో స్మశాన వాటిక చుట్టు



నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడలు, దేశాయిపేట పంచాయితీ పరిధిలో 10 కోట్ల 15లక్షల రూపాయలతో ఈ ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వెంకటేష్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ నేను చీరాల నియోజక వర్గంలో గడప గడప కార్యక్రమంలో 90 శాతం పూర్తి చేయడం జరిగిందని, అనివార్య కారణాలవల్ల నాకు యాక్సిడెంట్ జరిగి పెండింగ్‌లో ఉన్న దేశాయి పేట సచివాలయం 1,3,4లను పూర్తి చేయుటకు నా కాలు సహకరించని కారణంగా మీ అందరిని తక్కువ సమయంలో కలిసి మాట్లాడడానికి ఈ వేదికను ఏర్పరిచామని అన్నారు. చీరాలలో అభివృద్ధి చేయటంలో ఎక్కడ తగ్గకుండా చేయడం జరుగుతుందని నవరత్నాల్లో భాగంగా అందరికీ అభివృద్ధి ఫలాలు అందించుటకు మా వంతు కృషి చేశామని మీ అందరికీ అభివృద్ధి ఫలాలు అందాయా... అని అడిగి తెలుసుకున్నారు. అందనివారు ముందుకు వచ్చి నిర్భయంగా చెప్పవచ్చని సభా ముఖంగా తెలిపారు. దేశాయిపేటలో గత పాలనలో కంటే విభిన్నంగా మరింత అభివృద్ధి సుమారు 10 కోట్ల 15 లక్షల 55000 అభివృద్ధి పనులు జరిగాయి.గతం లో మేము తెలుగుదేశం తరుపున పోటీ చేసినప్పుడు మెజారిటీతో మా గెలుపుకు సహకరించారని, అలాగే పార్టీలకు అతీతంగా మీరు ఇప్పుడు రాబోవు ఎన్నికలలో మేము దేశాయిపేటలో అభివృద్ధి చేసినట్లుగా మీరు నమ్మితే, నా గెలుపుకు అందరూ సహకరించాలని కోరారు.

## రామయ్యకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నివాళి



పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవి కుమార్ మండలంలోని కస్యాపురం గ్రామంలో పర్యటించారు. కశ్యాపురం గ్రామానికి చెందిన కావూరి రామయ్య నిర్యాణమునకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు . ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యార్థుల జయకేతనం





ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి డిగ్రీ కాలేజ్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఉతీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు కాలేజ్ ఛైర్మెన్ రమణారెడ్డి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. ఎంబీసీ గ్రూపులో గూడూరి నబిషా 825 మార్కులతో ప్రథమ స్థానం, కరవది తేజ వైష్ణవి 823 మార్కులతో ద్వితీయ స్థానం, సబిహా 808 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. యంఎస్సీయస్ గ్రూపులో దొడ్ల సాయి దుర్గ 738 మార్కులతో ప్రథమ స్థానం, తాళ్లూరి దివ్య727 మార్కులతో ద్వితీయ స్థానం, చివులూరి నిరిషా 725 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. యంపిసియస్ గ్రూపులో గంజిగుంట నీహారిక 701 మార్కులతో ప్రథమ స్థానం, బోయపాటి శ్రావణి 691 మార్కులతో ద్వితీయ స్థానం, పల్లపు రత్నకుమారి 679 బిబిఎ గ్రూపులో యేజెళ్ళ శ్రీజ 485 మార్కులతో ప్రథమ స్థానం, తంబు గాయత్రి 479 మార్కులతో రెండవ స్థానం, చనమల ఆకాష్ 441 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. బిఎస్సీ గ్రూపులో 95శాతం, బిబిఎ గ్రూపులో 94శాతం విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్స్ గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి, సిఇఓ ఎన్.వెంకట సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## వైభవంగా నాదెండ్ల మోహన్ రావు కుమార్తె వివాహం

పామూరు, మేజర్‌న్యూస్: సివిస్ పురం మండలంలోని అరివేముల చింతలపాలెం గ్రామానికి చెందిన నాదెండ్ల మోహన్ రావు వాసవిల కుమార్



స్రవంతి వరికుంటపాడు మండలం ఎర్రంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పువ్వాడి వెంకటేశ్వర్లు భాగ్యమ్మ కుమారుడు వెంకటేష్‌ల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం అరివేముల చింతలపాలెం గ్రామంలోని వధువు స్వగృహంలో జరిగిన వివాహ మహెూత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా బంధుమిత్రులు హాజరై నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



## పొగాకు కొనుగోళ్లు ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 26, 27 పొగాకు వేలం కేంద్రాలలో ఇన్‌ఛార్జి సెక్రెటరీ దివి వేణు గోపాల్ రావు పొగాకు కొనుగోళ్లు ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. బేళ్లను వేలం కేంద్రానికి తెచ్చే ముందు రోజు విధిగా మార్కెట్ కు వచ్చి వేలం ను పరిశీలించాలని తెలిపారు. దానిని బట్టే బేళ్లు తీసుకు రావాలని కోరారు. బేళ్లు కట్టేటపుడు తేమ , వేడి లేకుండా చూసుకోవాలని తెలిపారు.రైతులు పొగాకు బోర్డు సూచించిన క్లస్టర్ షెడ్యూలు ప్రకారం బేళ్లు తెచ్చు కొవాలని అన్నా రు. రైతు సోదరులు వేలం కేంద్రం బయట పొగాకు కొనుగోళ్లు, అమ్మకాలు చేయకూడదని చెప్పారు. దీని వల్ల పొగాకు మార్కెట్ దెబ్బ తింటుందని పేర్కొన్నారు. రెండు వేలం కేంద్రాలలో 18 బేళ్లను వేలం లో పెట్టగా 230 రూపాయల సగటు ధర వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెండు వేలం కేంద్రాల అధికారులు కే రాజగోపాల్ రెడ్డి , చైనా రామ్ మీనా, రైతు నాయకులు మాదాల రమణయ్య, తాటికొండ రమణయ్య, కొండారెడ్డి,రైతు సోదరులు, తది తరులు పాల్గొన్నారు.

## సిఎంకి ఆహ్వానం పలికిన కందుకూరు వైకాపా ఇన్‌చార్జ్ బుర్ర



కందుకూరు, మేజర్‌న్యూస్: వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేం దుకు యర్రగొండపాలెం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ను కందుకూరు వైకాపా ఇన్‌చార్జ్, కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూధన్ యాదవ్ కలిశారు. సిఎం కు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు.

## చంద్రన్న పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు: ఎమ్మెల్యే స్వామి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సైకో పరిపాలన తరిమి కొట్టి చంద్రన్న పరిపాలన కోసం ప్రజలు వేయకలతో ఎదురుచూస్తున్నారని కొండెపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. బుధవారం తూర్పు నాయుడుపాలెంలో తన నివాసంలో జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామం నుంచి వైసీపీ పార్టీ చెందిన కొంతమంది తెలుగుదేశం పార్టీలోకి ఎమ్మెల్యే స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పెంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం కిందట అదే గ్రామంలో ముప్పవరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 25 కుటుంబాలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగింది అన్నారు సైకో పారిపాలన సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు విసిగి చెంది చంద్రన్న పరిపాలన కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రజలు తెలుగుదేశం పార్టీలోకి రావడం జరుగుతుందన్నారు అయితే ఎంతమంది వచ్చి నా తెలుగుదేశం పార్టీ ఆహ్వానం ఇవ్వడం మా పార్టీ సంప్రదాయమని మరోసారి గుర్తు చేశారు. 2024లో చంద్రన్న ప్రభుత్వం రావడం ఖాయం అంటూ కొండెపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఈయనతోపాటు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమం టీడీపీ నినాదం: ఇంటూరి





కందుకూరు, మేజర్‌న్యూస్: టిడిపి,జనసేన కూటమి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ పై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుఅన్నారు. బుధవాం పట్టణంలోని 3వ వార్డు ఉప్పుచెరువు రోడ్డులో శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. రాబోయే ఐదేళ్లలో బీసీల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నిర్ణయాలు ప్రకటించారని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన బీసీలకు నెలకు 4 వేల పింఛన్ ఇస్తామని చెప్పటం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే బీసీలకు రక్షణ చట్టం, బీసీ సబ్ ప్లాన్ ద్వారా ప్రతి ఏటా నిధుల కేటాయింపు, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ లాంటి అంశాలు హైలెట్ గా ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలపై ఎంత ప్రేమ ఉందో, అలాగే బీసీలు పార్టీకి ఎంత అండగా నిలుస్తున్నారో చెప్పటానికి నిన్నటి బహిరంగ సభే ఉదాహరణ అని నాగేశ్వరరావు అన్నారు. మూడో వార్డు ఉప్పు చెరువు మొదటి లైన్ ప్రాంతంలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నాగేశ్వరరావును స్థానిక ప్రజలు ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. పార్టీలకతీతంగా స్థానికులు నాగేశ్వరరావు వెంట నడుస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వైసీపీ ప్రభుత్వంపై స్థానికుల్లో ఎంత వ్యతిరేకత ఉందో అందరికీ తెలిసేలా, బహిరంగంగానే నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. నాగేశ్వరరావు ప్రతి గడపకు వెళ్లి, ఆ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుం టూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, స్థానిక సమస్యల గురించి ఓపిగ్గా విని, రాబోయే ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇస్తూ ముందుకు సాగారు. ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరని చెబుతూ, ఈసారి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కందుకూరు నియోజ కవర్గం నుంచి తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరు ప్రజలకు సేవచేయడమే ఇంటూరి నాగేశ్వరరావు లక్ష్యం

### ఇంటూరి సౌజన్య

కందుకూరు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కందుకూరు పట్టణంలోని 17వ వార్డు బీసీ కాలనీలో శంఖారావం కార్యక్రమాన్ని పార్టీనాయ కులు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కందుకూరు ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరిసౌజన్య ఇంటింటికి తిరుగుతూ టిడిపికి మద్దతు కోరారు. కాలనీలోకి వచ్చిన ఇం టూరి సౌజన్యకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భ ంగా బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి కరపత్రా లను పంపిణీ చేస్తూ ఆమె ముందుకు సాగారు. మహి ళలకు అన్ని విధాలుగా అండగా ఉండేది తెలు గుదే శం పార్టీ అని, గతంలో మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా చంద్రబాబు అనేక కార్యక్రమాలు తీసుకొచ్చారని సౌజన్య అన్నారు. ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా, బీసీలైతే 50 ఏళ్ల వారికి పింఛన్ ఇస్తారని అన్నారు. అలాగే ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతినెలా మహిళకు 1500





ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే, అందరికీ అమ్మకు వందనం పేరుతో 15 వేల చొప్పున అందజేస్తారని వివరించారు. ఇప్పటికే ఈ పథకాలు అన్ని వర్గాలకు చేరువయ్యాయని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల అభిమానం సంపాదించుకున్నారని, కార్యకర్తల్లో మనోధైర్యం నింపారని ఆమె తెలిపారు. అలాంటి వ్యక్తిని గెలిపించి అసెంబ్లీకి పంపితే సమస్యలపై ప్రజల గొంతు వినిపిస్తారని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో నాగేశ్వరరావుకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసరావు, స్థానికులు యనమల రాజేశ్వరి, తన్నీరు లక్ష్మి, సుగుణ, మరియమ్మ, కత్తి ఆశీర్వాదం, కత్తి జయరావు, పరుసు రఘు, గుమ్మడి శివ, గళ్ళ రమణయ్యతోపాటు పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, స్థానిక నాయకులు రాయి వెంక టేశ్వర్లు, పిడికిటి రఘునాధరావు, కాకుమాని మాల్యా ద్రి, అమరా రామలింగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రైతులకేనా కోట్లాది రూపాయల సబ్సిడీ

- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూపాయి సబ్సిడీ రుణం కూడా ఇవ్వని జగన్
- వైసీపీ సర్కార్ సబ్సిడీ వివక్షపై దళిత నేత నీలం నాగేంద్ర ఆగ్రహం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వయం ఉపాధి పథకాలకు సబ్సిడీలు నిరాకరిం చి ఎస్సీ ఎస్టీ బీసీలను వైయస్ జగన్మో హన్ రెడ్డి ఆర్థికంగా అణిచివేశారని దళి త హక్కుల దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుడు వర్షాభావానికి, మిచౌ ంగ్ తుఫానుకు నష్టపోయిన రైతులకు 1294 కోట్ల రూపాయల్ని ఇన్పుట్ సబ్సిడీగా ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ బుధవారం బటన్ నొక్కారు. ఈ నేపథ్యంలో బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. రైతుల పేరుతో భూస్వాములకు పారిశ్రామికవేత్తలకు జగన్ ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. ఆకాశంలో ఉరుము ఉరిమినా, అగ్రకులాలకు నష్టం జరిగిందేమోనని వైఎస్ జగన్ ఆందోళన పడుతున్నాడని నాగేంద్ర ఎద్దేవా చేశారు. అందరికీ సంక్షేమం పేరుతో వేల కోట్ల రూపాయల ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి అగ్ర కులాల సంక్షేమానికి జగన్ ఖర్చు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో అసమానతలు పోయేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాలను, రిజర్వేష న్లను ఇవ్వాలని బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసారన్నారు. అయితే ఈ అసమానతలు ఏ మాత్రం తగ్గ లేదన్నారు. 10 ఎకరాల మెట్ట లేదా 5 ఎకరాల మాగాణి భూమి ఉన్న అగ్రకుల రైతులు కూడా పేదలని వైఎస్ జగన్ ప్రభుత్వం భావించడం సిగ్గుచేటన్నారు. జగన్ ప్రభుత్వం 10 ఎకరాల అగ్రకుల రైతుకి అమ్మ ఒడి ఇస్తున్నదని, 300 యూనిట్ల కరెంటు కాలిస్తే ఎస్సీ ఎస్టీ బీసీలకు అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన ఇవ్వటం లేదన్నారు. అగ్రకుల జగన్, మనువాద మోడీ ప్రభుత్వాలు అగ్రకులాల ప్రయోజనాల కోసం అమలు చేస్తున్న పథకాల్లో రైతు భరోసా ఒకటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయం పేరుతో అగ్రకులాలకు అనేక సబ్సిడీ పథకాలను ఇస్తున్నాయ న్నారు. మోడీ, జగన్ అధికారంలోకి వచ్చాక, ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం ప్రత్యేకంగా అమలు చేసిన ఒక్క పథకం కూడా లేదన్నారు. వైయస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వకుండా, ఈ కార్పొరేషన్లను కుదవపెట్టి ప్రభుత్వ మే అప్పు తీసుకుందన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ నిధుల్ని కూడా జగన్ ఆపేసారన్నారు. జగన్ ప్రభుత్వం గ్యారెం టీ ఇవ్వకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్.ఎస్. సి.ఎఫ్.డీ.సి, ఎన్. ఎస్.కె.ఎఫ్. డీ.సి, ఎన్.బి.సి.ఎఫ్.డీ.సి, పథకాలు కూడా ఆగిపోయాయన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకు మాను రవి, బొమ్మల వంశీ, జనుమాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.